




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349 పేజీలు : 10+4 వెల : 6.50








మ్యూజికల్ ఫౌంటెన్ & ఉద్యానవనం




అంబేద్కర్ జీవిత విశేషాలతో 36 కుడ్య చిత్రాలు




అంబేద్కర్ చైత్య మ్యూజియం

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రత్యేకతలు

- డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎత్తు 125 అడుగులు
- కింద పీఠం (పెడస్టల్) ఎత్తు 81 అడుగులు
- పెడస్టల్ సైజు 3,481 చదరపు అడుగులు
- పెడస్టల్ తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు 206 అడుగులు
- పెడస్టల్ లో జీ+2తో గదుల నిర్మాణం
- బౌద్ధ వాస్తు శిల్పకళలోని కాలచక్ర మహా మండల డిజైన్ తో పీఠం ఏర్పాటు..
- పీఠం (పెడస్టల్) మొత్తం జీ+2 ఐసాసిలెస్, ట్రెపీజియం ఆకారంలో ఆర్సీసీ నిర్మాణం..
- రాజస్థాన్ పింక్ శాండ్ స్టోన్ తాపడంతో పెడస్టల్ నిర్మాణం..

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ ప్రత్యేకతలు

- రూ. 404 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా స్వరాజ్ మైదాన్ ను తీర్చిదిద్దిన జగనన్న ప్రభుత్వం
- 18.81 ఎకరాల స్వరాజ్ మైదానంలో ఆహ్లాదకరమైన ఉద్యానవనం..
- పర్యాటకులను ఆకర్షించేలా, అంబేద్కర్ జీవిత విశేషాలు తెలియచేసి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్..
- డా. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను వివరించే కుడ్య చిత్రాలతో కూడిన కొలనేడ్..
- 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్..
- 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టు..
- చిన్నారులు ఆడుకోవటానికి ప్లే ఏరియా..
- స్మృతివనం ఆవరణలో మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు, స్మృతివనం చుట్టూ ఉదయం, సాయంకాల వేళల్లో వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకునేలా ప్రత్యేక మార్గాలు..




కాలచక్ర మహా మండపం



విహార ఆంఫి థియేటర్



14' ఎత్తు x 22' పొడవు నెమలి ఆకృతి



జీవ కళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు

# జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదు, అది రాష్ట్ర ప్రభుత్వ విధానం ..

డా. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349 పేజీలు : 8+16 వెల : 6.50

ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కొనసాగింపు 7లో

28న రాష్ట్రానికి అమిత్‌షా రాక 9లో

## శ్రీరాముని పాదాల చెంతకు సిరిసిల్ల బంగారు చీరె


చీరెను పరిశీలిస్తున్న ఎంపి బండి సంజయ్

**చీరెలోనే రామాయణ ఇతివృత్తానికి సంబంధించిన చిత్రాలు**

26న ప్రధాని మోడీకి అందించనున్నట్లు నేతన్నల వెల్లడి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** నేత కళాకారుడు తయారు చేసిన బంగారు చీరెను అయోధ్య శ్రీరాముని పాదాల చెంత ఉంచనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నేత కళాకారుడు హరిప్రసాద్ తయారు చేసిన బంగారు చీరెను ఈ నెల 26న దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడికి అందించనున్నారు. ప్రధాని చేతుల మీదుగా రాముడి పాదాల చెంత చీరెను ఉంచనున్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గురువారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని హరిప్రసాద్ నివాసానికి వెళ్ళారు. హరిప్రసాద్ స్వయంగా రూపొందించిన బంగారు చీరెను పరిశీలించారు. శ్రీరాముడి చిత్రంతో పాటు రామాయణ ఇతి వృత్తాన్ని తెలియజేసే చిత్రాలను సైతం చీరెలో పొందుపర్చడం విశేషం, ఎనిమిది గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండితో తయారు చేసిన చీర అందరినీ అబ్బురపరుస్తోంది. చీరెను అద్భుతంగా తయారు చేసిన హరిప్రసాద్‌ను ఈ సందర్భంగా బండి సంజయ్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్ స్వయంగా తయారు చేసిన బంగారు చీరె బాగుందన్నారు.

## దేశంలో మరిన్ని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు

**పౌర విమానయాన చరిత్రలో ఇది ప్రత్యేకమైన రోజు**

**బేగంపేట విమానాశ్రయంలో 'వింగ్స్ ఇండియా 2024'ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా**

**పాల్గొన్న కేంద్రమంత్రి వికెసింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి**


హైదరాబాద్ బేగంపేటలో గురువారం 'వింగ్స్ ఇండియా 2024' ప్రదర్శనను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 18,ప్రభాతవార్త:** ఆకాశంలో ఎంతో ఎత్తులో ప్రయాణించే విమానాలు, వ్యాపారవేత్తలు,రాజకీయనాయకులు సొంతంగా ప్రయాణించే బిజినెస్ ఫ్లైట్స్,వివిధ రకాలైన హెలికాప్టర్‌లు అన్నీ ఒక చోట చేరితే వాటిని చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన వాణిజ్య వర్గాల సందర్శకులు రెండు కళ్ల చాలవన్నట్లు ఎంతో తన్మయానికి గురయ్యారు.మొట్ట మొదటి సారిగా ≫7



భార్య హత్య కేసు:

## నిందితునికి ఉరిశిక్ష

**నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు**

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యను విచక్షణారహితంగా హింసించి చంపిన ఘటనకు సంబంధించి భర్తకు ఉరిశిక్ష విధిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు విధించింది. ఈ మేరకు నాంపల్లిలోని 4 వ ఎంఎస్‌జే కోర్టు న్యాయాధికారి సివిఎస్ సాయి భూపతి గురువారం తీర్పు ప్రకటించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని తలాబ్‌కట్ట,భవాని నగర్‌కు చెందిన ఇమ్రాన్‌ఉల్‌హక్ (32), నసీమ్ అక్తర్ (35) భార్యభర్తలు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. పెళ్లయిన కొన్నాళ్ల పాటు బాగున్నారు. ఈ తర్వాత ≫7

## తెలంగాణకు పెట్టుబడులు మరో 1731 కోట్లు

**సాంకేతిక నైపుణ్య శిక్షణకు టాటా గ్రూప్ కంపెనీ నుండి రూ.1500 కోట్లు**

**సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ రాక**

**త్వరలో 09 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ**

**సప్లయి చైన్ స్కిల్స్ అకాడమీ ప్రారంభం**

అంతర్జాతీయ సర్జికల్ పరికరాలు ఉత్పత్తి చేసే సంస్థ ఏర్పాటు


గురువారం దావోస్‌లో టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి18:** తెలంగాణలో మరో రూ.1731 కోట్లపెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు,మాస్టర్ ట్రైన్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాలలో విస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు. ఐటి రంగంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టిసిఎస్) హైదరాబాద్‌లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి. ఇందులో 80వేలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో టిసిఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్,ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్,సికోర్స్ కీ. జిఇ,లాక్ హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి ≫7


గురువారం న్యూఢిల్లీలో రామమందిరంపై పోస్టల్‌స్టాంపును విడుదల చేస్తున్న ప్రధాని మోడీ

## రామమందిరంపై పోస్టల్ స్టాంపు

**విడుదల చేసిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రామ మందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరిమాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ఆకృతి, మందిరం ఆవరణలోని కళాఖండాలు, సూర్యభగవానుడు, సరయూ ≫7


5లో అయోధ్య విశేషాలు


విద్యార్థులకోసం గాలిస్తున్న ఈతగాళ్లు

## మునిగిన పడవ

**గుజరాత్‌లో ఘోర ప్రమాదం**

**8 మంది విద్యార్థులు మృతి**

**వదోదర, జనవరి 18:** గుజరాత్‌లో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. టీచర్లు, విద్యార్థులు ప్రయాణిస్తున్న ఒక పడవ ప్రమాదవశాత్తూ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 8మంది విద్యార్థులు మృతిచెందారు. ≫7

## ప్రజలపై భారం లేని బడ్జెట్



### ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం

**ఆరు గ్యారంటీలకు నిధుల సమీకరణపై దృష్టి**

**బడ్జెట్ సమీక్షల్లో డిప్యూటీ సిఎం భట్టి**

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** ప్రజలకు మేలు చేయడమే ఇందిరమ్మ రాజ్యాం లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలపై భారం లేకుండా 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌కు రూపకల్పన చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు అవసరమైన నిధుల విషయంలో ప్రత్యమ్నాయ వనరుల సమీకరణపై దృష్టిసారించాలన్నారు. అంతేకాకుండా రెవెన్యూ శాఖలో ఉన్న భూముల లీజు గడువు దాటిన వాటిని గుర్తించాలని చెప్పారు. కొత్త అంచనా బడ్జెట్‌కు సంబంధించి సచివాలయంలో గురువారం వ్యవసాయ, రెవెన్యూ, గృహ నిర్మాణం తదితర శాఖల ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరావుతో కలిసి సమీక్షించారు. వచ్చే కొత్త బడ్జెట్ కేటాయింపులు, అవసరాల నిమిత్తం ప్రతిపాదనలను ఆయా శాఖల అధికారులు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తులు సృష్టించి, తద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజలకు పంచాలని సూచించారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో కాస్తు కాలం తొలగించి రైతుల హక్కులను కాలరాశారని విమర్శించారు. జమా బందీ, రెవెన్యూ సదస్సులు నిలుపుదల చేయడంతో రైతులు పలు సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ, అసైన్డ్, మాన్యం, ఎండోమెంట్, చట్ట ప్రకారం వచ్చిన భూములను పార్ట్ బిలో పెట్టి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. ధరణితో ప్రభుత్వ భూములు కొద్ది మంది చేతుల్లోకి వెళ్లాయని, వాటిని గుర్తించి తిరిగి వెనుక్కి తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2014 వరకూ అసైన్డ్ భూములు, ఆ తదుపరి ఇప్పటి వరకూ గత ప్రభుత్వం వెనక్కి తీసుకున్న భూములు, వాటిని వినియోగం తదితర వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కాగా కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు 1.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చిందని, 2023-24లో దీనికి తాత్కాలికంగా బ్రేకులు వేసిందని అధికారులు వివరించారు.

**నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలి**

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని వ్యవసాయం, అనుబంధ శాఖలపై జరిగిన సమీక్షలో విక్రమార్క అన్నారు. నాసిరకం, నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా సంపూర్ణంగా అరికట్టాలని సూచించారు. నిబంధనలు పాటించని కంపెనీలపై ఉక్కుపాదం మోపాలని తేల్చిచెప్పారు. రైతు బీమా, పంటల బీమా, రైతు బంధు, ఆయిల్ పామ్ సాగు, ధాన్యం కొనుగోళ్ల తదితర వాటిపై చర్చించారు. అలాగే చేనేత, జౌళి శాఖలకు సంబంధించిన పథకాలను గూర్చి సమీక్షించారు. బతుకమ్మ చీరలు, విద్యార్థుల యూనిఫాం వస్త్రాలపై వివరాలను తెలుసుకున్నారు.



గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేస్తున్న మహేష్, వెంకట్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్ తదితరులు

## ఇద్దరూ ఏకగ్రీవమే!

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేష్, వెంకట్ నామినేషన్లు.. బరిలోకి దిగని విపక్షాలు**

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికలు ఓటింగ్‌తో పనిలేకుండానే ఏకగ్రీవమైంది. గురువారం నామినేషన్ దాఖలు చివరి రోజున కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమారెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు జూపల్లి కృష్ణారావు,ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ దీపదాస్ మున్షీ హాజరైనారు. నామినేషన్ల ≫7


## అన్నారం బ్యారేజికి మరమ్మతులు పూర్తి!



**పరిశీలించిన విజిలెన్స్ అధికారులు**

**బందోబస్తుకు వచ్చిన స్థానిక పోలీసులను వెనక్కి పంపిన డిజి రాజీవ్‌రతన్**

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** అన్నారం సరస్వతి బ్యారేజికి ఏర్పడిన బుంగలను అఫ్కాన్ సంస్థ పాలియూరిథిన్ గ్రౌటింగ్ ద్వారా మరమ్మతును పూర్తిగా చేసింది. అన్నారం సరస్వతి బ్యారేజి 38వ పియర్స్ నుంచి 42 పియర్స్ వరకు ఏర్పడిన బుంగలను గ్రౌటింగ్ ద్వారా పూడ్చినారు. అఫ్కాన్ సంస్థ హిమాచల్‌ప్రదేశ్ నుంచి పాలియూరిథిన్ అనే రసాయనంను హెలికాప్టర్ ద్వారా తెప్పించినారు. 38,28 పియర్స్ వద్ద అత్యధిక ప్రమాదస్థాయిలో బుంగ ఏర్పడిన ప్రాంతంలో కూడా గ్రౌటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. దీనితో రెండు పియర్స్ వద్ద ఊట నిలువరించబడిందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా నిర్మించిన అన్నారం బ్యారేజి మరమ్మతులపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సిఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీధర్‌బాబు అత్యంత ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పడిన బుంగలకు మరమ్మతు చేసేలా ఆఫ్కాన్స్ సంస్థకు దిశానిర్ధేశనం చేశారు.దీనితో మర్మతు పనులు వేగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జరిగాయి. గత నవంరబర్ నెలలో 38,28 పియర్స్ వద్ద బుంగలు కయ్యాల పెద్ద గోతులు పడ్డాయి. అధికారులు అప్రమత్తంగా వుండటంతో పెను ప్రమాదం తప్పింది. రాళ్ళు ఇసుక సంచులు వేసి తాత్కాలిక మరమ్మతులు చేసి లీకేజిని అదుపు చేశారు. బంగుల నుంచి ఇసుక బయటకు పోకుండా గ్రౌటింగ్ చేశారు. అన్నారం సరస్వతి బ్యారేజ్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి రాజీవ్ రతన్ గురువారం పరిశీలించారు. అనంరతం కంట్రోల్ రూమ్ ఇంజనీర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమైనారు. ప్రాజెక్టు ప్రారంభం నుంచి గత ఏడాది వరకు వచ్చిన వరదల తీరును సమీక్ష చేశారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నా కూడా వారు అవసరమైతే తెలుపుతామని వారిని అక్కడ నుంచి పంపివేశారు. డిజి వెంట ఎస్‌పి శ్రీనివాసులు మాత్రమే వున్నారు.



## ఉచిత విద్యుత్ భారం రూ.3,500 కోట్లు

**200 యూనిట్లు దాకా వాడే కనెక్షన్లు 1.05 కోట్లు**

**కరెంటు వివరాల నమోదుకు ప్రత్యేక పోర్టల్**

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీ పథకాల్లో ఒకటైన గృహ జ్యోతిపై తెలంగాణ సర్కార్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసే దిశగా దృష్టిసారించింది. వీటికి సంబంధించిన వివరాలను సమర్పించాల్సిందిగా విద్యుత్ పంపిణీ సంస్థలను (డిస్కంలు) ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విద్యుత్ వివరాలతో కూడిన ప్రతిపాదనలపై చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తి కావచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 200 వరకూ కరెంటు వినియోగించే వారి లెక్కలను తేల్చింది. రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌కు అర్హులైన వారి నిమిత్తం దాదాపు ఏడాదికి 3.500 కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. తెలంగాణలో గృహ వినియోగ కనెక్షన్లు దాదాపు 1కోటి 31లక్షల 48 వేల కనెక్షన్లు ఉండగా, ఇందులో నెలకు200 యూనిట్ల వరకూ వాడేవి 1కోటి 5లక్షల సర్వీసులు ఉన్నాయి. వీటికి విద్యుత్ వినియోగించి నందుకుగాను చార్జీల రూపంలో విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రతీ నెలాసుమారు 351 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక యూనిట్ కరెంటు సరఫరా నిమిత్తం సగటు వ్యయం 7.07 రూపాయలు అవుతోంది. 200 యూనిట్లు వాడే వారికి ప్రస్తుతం సగటు వ్యయం కంటే తక్కు చార్జీలనే తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు వసూలు చేస్తున్నాయి. ఈ లెక్కన ఏడాదికి సుమారు 4,200 రూపాయల వరకూ రెవెన్యూ వస్తోంది. ఇందులో అద్దె ఇళ్లలో నివశిస్తున్న వారు సైతం ఉన్నారు. వీరికి కూడా ఉచిత విద్యుత్ అమలు చేయాలని నిర్ణయించారు. మొత్తంగా 200 యూనిట్ల వరకూ కరెంటు వాడే వినియోగదారుల్లో ఆదాయపు పన్ను చెల్లించే వారిని పక్కన పెడితే అర్హులైన వారికి ఉచిత విద్యుత్ సరఫరా చేసినందుకు గాను దాదాపు 3,500 కోట్ల రూపాయల వరకూ డిస్కంలకు భారం పడుతుందని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ మేరకు ఈ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.

6 నెలల్లో కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలు తిరగబడతారు: కెటిఆర్ 2లో



వార్త

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

- గురునానక్

# చేనేత కార్మికులలో నైపుణ్యాన్ని పెంచాలి

***మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధిచేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది.***

**చిలగాని జనార్ధన్**

మారుతోన్న కాలానుగుణంగా రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్ పరిశ్రమల్లో మార్పు రావడంలేదు. అధునాతన శిక్షణ ఉత్పత్తులు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలేవీ కల్పించడం లేదు. అల్పకాలికంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడం మినహా ఇప్పటివరకు దీర్ఘకాలిక ప్రణాళిక, అందుకు తగ్గచర్యలు తీసుకున్న దాఖలాలేవీ లేవు. ప్రచార ఆర్భాటాలకోసం పరిశ్రమలు నెలకొల్పుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మినహా క్షేత్రస్థాయిలో పరిశ్రమల అభివృద్ధి తద్వారా సాధించిన ప్రగతి ఏమీ లేదు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 15వేల మందికిపైగా కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలిస్టర్ బట్టకు ప్రసుత్త మార్కెట్లో డిమాండ్ లేకపోవడం, ఇప్పటివరకు నేసిన వస్త్రాలు అమ్ముడుపోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేశారు. దీనికితోడు గత బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు సుమారు రూ. 250 కోట్లు ప్రభుత్వం నుండి రాకపోవడంతో చిన్న,మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.కొద్దికాలం క్రితం ఇక్కడి టెక్స్‌టైల్ పార్కులో ఇదే సంక్షోభం ఎదురైతే ఆర్వీఎం వస్త్రాల ఉత్పత్తికి ఆదేశాలిచ్చింది ప్రభుత్వం. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే పని దొరుకుతుంది. కాగా సిరిసిల్లలో 90 శాతం వరకు ఉత్పత్తిచేసే పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి కార్మికులకు పూర్తి స్థాయిలో పనిలేకుండాపోయింది. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసుకోవడంతో, సిరిసిల్ల పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడం లేదు. మహారాష్ట్రలోని మాలేగాంలో తక్కువ ధరకు పాలిస్టర్ వస్త్రాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తదితర బడా వ్యాపారవేత్తలు అక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35 కోట్లకుపైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. ఒకవైపు కొనుగోళ్లు జరగక, మరోవైపు తెలంగాణ సర్కారు నుండి వస్త్రాల ఆర్డర్స్ లేకపోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభం లోనికి నెట్టివేయబడింది. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చేసే చీరల ఉత్పత్తిపై సిరిసిల్ల కార్మికులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సుమారు కోటివరకు చీరల ఉత్పత్తిలో 12వేల మంది ఇక్కడి కార్మికులకు ఐదు నెలలపాటు ఉపాధి పొందుతున్నారు. ఇందుకు గత ప్రభుత్వం మూడు వందల కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. వీటితోపాటు క్రిస్మస్, రంజాన్ పండుగలకూ ఆయా సామాజిక వర్గాలకు దుస్తులు పంపిణీ చేసేది సర్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగిస్తుందా? లేక రద్దు చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.



ఇక్కడి కార్మికులకు ఐదు నెలల వరకు ఉపాధి మినహా, ఈ చీరల వినియోగం శూన్యమనే విమర్శలున్నాయి. గతంలో జనవరిలో ఆర్డర్ ఇచ్చి,మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ పరిస్థితుల్లో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సాహసిస్తుందా అనే సందేహాలువ్యక్తం అవుతున్నాయి.రాష్ట్రంలో టెక్స్‌టైల్ తయారీలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి2017లో అప్పటిప్రభుత్వం 1,190 ఎకరాల్లో పత్తిని పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుకుశ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. దీని పెట్టుబడి సామర్థ్యం రూ.11,586 కోట్లుగా నిర్ణయించింది. ఇందుకోసం 3,400 కోట్లు పెట్టుబడితో దాదాపు 23,800 ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేశ, విదేశాలకు చెందిన 22 మంది పారిశ్రామికులతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది గత సర్కారు.కాని కార్యాచరణకు నోచుకోలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 సంవత్సరంలో 59.26 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆపెరల్ పార్క్ 88.74 ఎకరాలలో వీవింగ్ పార్కుకు శ్రీకారం చుట్టింది అప్పటి ప్రభుత్వం. ఇక్కడ కూడా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం పెట్టుకుంది. అయితే ఇవేమీ పూర్తికాకపోవడంతో లక్ష్యం నెరవేరలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పూర్తికి ఏం చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తినెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కుటీర పరిశ్రమగా చేనేత ఉండేది. అనేక కారణాలవల్ల ఈ పరిశ్రమ కుంచించుకుపోతుంది. ఇందులో నుండి ఇతర రంగాలకు వలసలు పెరుగుతుండగా కొత్తగా ఎవరూ ఇందులోకి వచ్చేందుకు సాహసించడం లేదు. చేనేత సహకార సంఘాలు కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ పోటీని తట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, బీమా లాంటి పథకాలు అమలు చేసినా, తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలేవీ ఇవ్వడం లేదు.2017లో నేతన్నకు చేయూత స్కీమ్‌ను ప్రవేశపెట్టి అప్పటి సర్కార్ 2023 వరకు కొనసాగించింది. చేనేత కార్మికుడి ఉత్పత్తి వేతనంలో ఎనిమిది శాతం బ్యాంకులో జమచేస్తే రాష్ట్రప్రభుత్వం 16శాతం జమ చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.56.71 కోట్లు విడుదల చేసింది. దీంతోపాటు 36వేల మంది నేతన్నలకు ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసింది. అనేక పథకాలు రూపొందించి అమలు చేసినా,శాశ్వత ప్రాతిపదికన లబ్ధిచేకూరడం లేదు.ఇందుకు మూస ధోరణి వస్త్రోత్పత్తులే ఇందుకు కారణంగా చెప్పాల్సి వస్తుంది. మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళీ విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్‌ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది. •

# వన్యప్రాణులకు ఏదీ రక్షణ?

అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒక నాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి.అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్లకార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇలా తమ పంటలకు, ప్రాణాలకు హాని కల్పిస్తున్న వన్య ప్రాణులను ఏదో రకంగా మట్టుపెడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాలో రాయలసీమ చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకు వస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి చంపు తున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. గతవారంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు పెద్దపులులు మృతిచెందిన కేసుకు సంబంధించి నలుగురు అధికారులను బుధవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విష ప్రయోగం ద్వారా పులిని మట్టు పెట్టారని ఆధారాలు లభించడంతో కొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అడవుల విధ్వంసం యధేచ్ఛగా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎర్రచందనం కోసం రాయ లసీమలోని కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలకు లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లింగ్ వెనుక ఉన్న బడా వ్యాపారులను అరెస్టు చేసినా ఇది ఆగడం లేదు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలో శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్ష శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఏదో ఒక రూపంలో ఏదో ఒకమార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మంది కూలీలు చనిపోయారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు. టేకు, ఇతర విలువైన వృక్ష సంపద తరలిపోతున్నది. అటు స్మగ్లర్లు, పదఘట్టనలు, ఇటు అడవుల విధ్వంసంతో ఆ ప్రాంతాలు అతలాకుతలమైపోతున్నాయి. దీంతో వన్యప్రాణులకు ఆహారం సంగతి అటుంచి తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావంతో ఆ ఏరియాలకు స్మగ్లర్ల కదలికలు కొంత తగ్గినా మళ్లీ ఇప్పుడు పుంజుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల వేట నిరాటంకంగా జరుగుతున్నట్లు చెప్తున్నారు. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకు పైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందనే ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఆ ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు.పులుల సంఖ్య అంతగా పెరగడం లేదు. ఒకపక్క అడవులు తగ్గిపోవడం మరొకపక్క విజృంభించిన విష ప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింతగా సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

# మన విద్యావిధానంలో మార్పు రావాలి


**ఎన్.సీతారామయ్య**

ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేట్‌కు పట్టంకట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకుపాల్పడింది.దానికి కొద్దిరోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి)సమాచారం ప్రకారం 2022లో దేశం మొత్తం మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటి తరం విద్యార్థులకు ఎందుకని చీకటి కుహరంగా మారుతుంది. ఇరవైయేళ్ల క్రితం ఇంతగా లేని ఆత్మహత్యలు ఇప్పుడెందుకు యేడాదికి వెయ్యికి పైబడి చోటు చేసుకుంటున్నాయి. దేశంలో వేళ్లూనుకున్న నయా ఉదారవాద ఆర్థికవిధానాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి.సమాజ ఉత్థాన పతనాలను చరిత్ర ఆటుపోట్లను వివరించి, ఆత్మస్థైర్యాన్ని పెంచే సామాజిక శాస్త్రాల బోధన అవసరమే లేదని తేల్చిపడేశాయి. తీవ్రమైన పోటీ, ఒత్తిడి గొప్ప ఫలితాలను ఇస్తాయన్న యాంత్రిక ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికితోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరసనగళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీసింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటి నుంచో




ఉన్నప్పటికీ ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన ఆర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ కార్పొరేట్ చదువులతోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించడం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్యతరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల మీద క్షణక్షణం ఒత్తిడిని రాజేస్తున్నాయి. దీనికితోడు అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లలను నిరంతర ఒత్తిడితో బలి చేయడం తప్ప ఎక్కడా ఉత్తేజాన్నిచ్చే ఆటపాటల జాడ లేదు. సాధించి తీరాలనే పోటీ ఉపదేశాలు తప్ప వినోద వికాసాలకు విలువలేదు. మార్కులూ ర్యాంకుల లెక్కలతోనే విద్యాసంస్థల మూలమూలలూ పిక్కటిల్లుతున్నాయి. ఇలాంటి ఊపిరి సలపని పీడన వాతావరణంలో నిర్దేశిత లక్ష్యాలను చేరలేదనో, చేరలేమనో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలు ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద ఆర్థికవిధానాల చట్రాన్ని బద్దలుకొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి.ఆటలూ, పాటలతో కూడిన చదువు,తలకు,తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించడానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి.గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే. కానీ జీవితం వాటన్నింటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను ఆమూలాంగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నేటి విద్యార్థులకు అందుబాటులోకి రావాలి. దానికి తగ్గట్టుగా విద్య విధానం మార్పు రావాలి. తల్లిదండ్రుల తీరుమారాలి. •

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



## చిన్నదేశం పెద్ద సవాల్

జనవరి 9న భూటాన్ జాతీయ అసెంబ్లీకి జరిగిన తుది దశ ఎన్నికల్లో షేరింగ్ టోబ్గే నాయకత్వంలోని పీపుల్ డెమోక్రటిక్ పార్టీ 47సీట్లకుగాను 20సీట్లు కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం జరిగింది. ప్రపంచంలో అత్యధికజనాభా కలిగిన భారత్,చైనా మధ్యలో 14,824 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన చిన్నదేశం భూటాన్ తన ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టయినా పర్యాటక రంగం కరోనా వలన మందగించడంతో ఆ దేశ ఆర్థిక వృద్ధి గణనీయంగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో భూటాన్ ఆర్థిక వృద్ధి రేటు 1.7 శాతం. దీంతో ఆ దేశం నిరుద్యోగ శాతం 29గా నమోదైంది. స్థూలదేశీయ ఉత్పత్తికంటే స్థూలదేశీయ సంతోషానికే పెద్దపీటవేసే భూటాన్ రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా 2008లో రూపాంతరం చెందింది.

-సాయి సృజన్, పాలకుర్తి

## డాక్టరేట్‌లకు ఉపాధి!

తెలంగాణ రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పిహెచ్‌డి పట్టా పొందిన నిరుద్యోగులను గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో కాంట్రాక్టు విధానంలో లేదా దినసరి కూలీలుగా అయినాకూడా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. చాలా మంది ఉపాధి కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుంది. ప్రభుత్వ ముఖ్యశాఖలైన గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూశాఖ,పోలీసుశాఖ,ప్రభుత్వంప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలుకు వాటిని ప్రచారం చేయడానికి లబ్ధిదారుల ఎంపిక నిధుల విడుదల వంటి అంశాలను పరిశీలించడం ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగామ

## దారి దీపాలు

చాలా చోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం చూస్తుంటాం. విద్యుత్,నీరు,ఆహారం, డబ్బులు ఏదీ అవసరానికి మించి వాడరాదు. దుబారాకు చరమగీతం పాడాలి. ఇలాచేయడంవల్ల పుడమి తల్లి కూడా సంతోషిస్తుంది. తద్వారా ముందు తరానికి దారిదీపాలవుతాయి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

## చైనా వలలో మాల్దీవులు

ప్రపంచం అంతా మనలను చూస్తున్న వేళ్ల భారత విదేశాంగ విధానంలో మాలదీవులతో ఒక చిక్కొచ్చిపడింది. మాలదీవులలో చైనా అనుకూల వైఖరి అవలంబించే పార్టీ అధికారంలోకి వచ్చి చైనా ప్రతిపాదించిన వన్‌బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టు వలలో పడి ఒక శ్రీలంక, పాకిస్థాన్‌లాగా మారడానికి సిద్ధంగా ఉంది. కరోనా సమయంలో ప్రపంచదేశాలకు కరోనా టీకా సరఫరా చేసి భారత్ తన పేరు ప్రతిష్టలు పెంచుకుంటే మాలదీవులు మాత్రం వద్దుపొమ్మని అంటుంది. దాని పర్యవసానాలు మొన్న జరిగిన మేయర్ ఎన్నికల గుణపాఠంతో నేర్చుకుంటారో లేదా తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చేతులు కాల్చుకుంటుందో కాలమే సమాధానం చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ

## అసలు సమస్యలు పట్టించుకోండి

శిలలు,శిల్పాలు పాతకాలపు కమ్యూనికేషన్ సాధనాలు ప్రచార సాధనాలు. ఆధునిక యుగంలో వాటి అవసరం లేనేలేదు. నిజంగా శ్రీరాముడు గొప్పవాడు. అంబేద్కర్ గొప్పవాడు. అలాగని వారి విగ్రహాలు విపరీతంగా కట్టి వాటి ప్రతిష్ట కోసం వాటి ఉత్సవాల కోసం నోములు చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో ఏమీ ఆలోచించకుండా సమస్యల్ని చెప్పనీయకుండా మైండ్ డైవర్ట్ చేస్తూ అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు 19వ తారీఖున 22వ తారీఖున ప్రకటించడం అంత మంచిదికాదు. శ్రీరాముడు భావజాలం ఉన్న తెలుగు పాఠాలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిగొప్పదైన భారత రాజ్యాంగం గురించి పాఠ్యాంశంగా ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో కేజి నుండి పిజి వరకు ప్రవేశపెట్టి నూటికి నూరు మార్కులు వచ్చేలా చేయాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

# డిజిటలైజేషన్‌తో ఎల్ఐసి వృద్ధి సాధించేనా?

**జి. కిషోర్ కుమార్**

దేశీయ పొదుపును ప్రోత్సహించడానికి, ప్రజల పొదుపుకు భద్రత కల్పించడానికి, జీవిత బీమా సౌకర్యాన్ని ఒక సామాజిక బాధ్యతగా, ప్రభుత్వం తరపున సావెరిన్ గ్యారెంటీ ఇచ్చి ప్రీమియం రూపంలో పొదుపును సమీకరించడానికి, ప్రైవేట్ వ్యక్తుల మోసాలబారి నుండి ప్రజల సొమ్మును పరిరక్షించడానికి జీవిత బీమా రంగ జాతీయికరణ స్వాతంత్య్రానంతరం ఆర్థికరంగంలో ఒక ప్రధానమైన మైలురాయి. ప్రభుత్వం జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలహీనపరిచే చర్యలకు ఉపక్రమిస్తున్న ప్రస్తుత తరుణంలో, జీవిత బీమా పరిశ్రమను జాతీయికరణ చేయవలసి వచ్చిన పరిస్థితుల నేపథ్యాన్ని చర్చించాల్సిన అవశ్యకత ఉంది. జనవరి 19వ తేదీన జీవిత బీమా రంగ జాతీయికరణ దినోత్సవంగా భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక రంగంలో నిర్వహించిన కీలకపాత్ర గుర్తుచేసుకోవడం ఎంతైనా ముదావహం.19 జనవరి దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల వద్ద నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారతదేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు జనవరి 19, 1956 నుండి ఇప్పటివరకు ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడంలో ఎల్ఐసి కృతకృత్యమైనది. సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 67 సంవత్సరాలుగా జాతీయాకరణ లక్ష్యసాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 31,మార్చి 2023 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం 43,97, 204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగానూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జిలు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు.టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. 1956లో కేవలం ఐదు కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ





నేడు జీవిత బీమా సంస్థ జాతీయికరణ దినోత్సవం

నియమాల ప్రకారం 100 కోట్ల పెట్టుబడిగా మార్పు చేసుకుంది. ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనేలక్ష్యంతో ప్రారంభమైన ఎల్ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత గ్రూపు ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది. 95 శాతం సర్‌ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన ఐదు శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో ఆరు దశాబ్దాలపైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది.ఎల్ఐసి 45,50,571.73 కోట్ల రూపాయల ఆస్తుల విలువను,40,81,326.41కోట్ల లైఫ్ ఫండ్‌ను కలిగి ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ. ఎల్ఐసి ప్రతి సంవత్సరం సుమారు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ 43,97,205 కోట్లుగా నమోదుచేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. ఎల్ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 1,831.08 కోట్లు ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది. భారతదేశ బీమా రంగంలో ప్రైవేట్, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీపడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వరంగ ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్ఐసి మొత్తం ఆదాయం 7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లైయిములను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6శాతం డెత్ క్లైయిములను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ఎక్కువ మంది పట్టాదారులను కలిగి ప్రపంచంలోనే ఎల్ఐసి అతి పెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్ఐసి ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయికరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎల్ఐసి, ఎస్‌బిఐను దాటి అత్యంత విలువైన ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వ అంతిమ లక్ష్యం, ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే. 2047 నాటికి అందరికి జీవిత బీమా అందించాలనే పేరుతో డిజటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికంగా ఉపయోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ మూలధన అవసరాల మార్పులు,ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, డైరెక్ట్ మార్కెటింగ్ మోడల్స్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావడానికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రయత్నిస్తోంది. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయాకరణ ముందు పరిస్థితులకు తీసుకువెళ్లే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైనమొత్తం ఫిర్యాదులలో 50.41శాతం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినదే గమనార్హం. •

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం




## అసోం ప్రస్తుత సర్కార్ అవినీతిమయం

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ

**జోర్హట్(అసోం), జనవరి 18:** దేశంలో అత్యంత అవినీతిప్రభుత్వం, అవినీతి సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అస్సాంలో మాత్రమేనని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోంలో అత్యంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అలాగే అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం అని పేర్కొన్నారు. శివసాగర్‌జిల్లాలోని హోలోటింగ్ వద్ద తనను కలిసేందుకు వచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయ్‌యాత్ర నాగాలాండ్‌నుంచి అసోంలోకి ప్రవేశించింది. దేశంలో ప్రజాధనం దోపిడీచేస్తూ మతవిద్వేషాలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు రెచ్చగొడుతున్నాయని ఆయన అన్నారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో అసోం ప్రభుత్వ అవినీతి చిట్టాపై మాట్లాడతామని అన్నారు. తర్వాత జోర్హట్ జిల్లాలోని నకారాచి వద్ద దేబేరా పార్ వీధి సభలో కూడా రాహుల్ మాట్లాడారు. గిరిజనులకు ద్రోహంచేస్తున్నారని, తేయాకు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉంచేసారని, అస్సాంలోని స్వదేశీ తెగలకు సంబంధించిన సమస్యలను కావాలనే పక్కనపెట్టారని ఆరోపించారు. అస్సాంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికే ఎక్కువప్రాధాన్యం ఇస్తోందన్నారు.

వాస్తవానికి అస్సాం ముఖ్యమంత్రి అంత అవినీతి పరుడు మరెక్కడా లేరని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కుటుంబం మొత్తం అవినీతితో రాజ్యమేలుతున్నారన్నారు. ఆయన పిల్లలు, ఆయన ఆయన భార్య మొత్తం అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బుతో అసోం ప్రజలను కొనుగోలు చేయవచ్చని భావిస్తున్నారన్నారు.

అయితే అసోం ప్రజలు అంత తెలివితక్కువ వారు కాదని, వారికి వెలకట్టలేరని రాహుల్ స్పష్టం చేసారు. ఆయన చేపట్టిన న్యాయ్‌యాత్ర బస్సు టాప్‌నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ యువతకు రాష్ట్రంలో ఉపాధిలేక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగంతో భారత్ వికసించలేదని, అన్ని ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామని, చిన్నమధ్యతరహా పరిశ్రమలను పునరుద్ధరించి ఎక్కువ కొలువులు సృష్టిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే అసోం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకం దరఖాస్తులకోసం క్యూలలో నిలుచున్న మహిళలు రాహుల్‌గాంధీ కాన్వాయ్ అటుగా రాగానే క్యూలను వదిలేసి రాహుల్‌ను కలిసి కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. నకచారి ప్రాంతంలో భారీ సంఖ్యలో మహిళలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డగించి మరీ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

రాహుల్‌కూడా బస్సునుంచి బయటకు వచ్చి వారందరికీ అభినందనలు తెలిపారు. అనేకమంది రాహుల్ పాదాలను తాకేందుకు ముందుకువస్తే వారిని వారించారు. మహిళలు మొత్తంగా రాహుల్ గాంధీతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. వారి జీవనశైలి, స్థితిగతులగురించి రాహుల్‌గాంధీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఈ విడియోలను ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌పై పోస్టుచేయడంతో భారీ స్పందన వచ్చింది.

# అయోధ్య విశేషాలు





## గర్భాలయంలోకి చేరిన 'రామ్‌లల్లా'!

**అయోధ్య, జనవరి 18:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అనుబంధంగా ఏడురోజుల పాటు సప్తాహకార్యాచరణ సాగుతోంది. అయోధ్య కమిటీ ఎంపికచేసిన 51 అంగుళాల రాముని విగ్రహాన్ని గురువారం తెల్లవారుఝామున క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. వేదమంత్రోచ్ఛారణ, జైశ్రీరామ్ నినాదాలమధ్య ఆలయంలోనికి విగ్రహాన్ని చేరవేసారు. విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్ఠించే అవకాశం ఉందని శ్రీరామమందిర నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట వేడుకకు ముందువరకూ పూజాకార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రస్తుతం ఏడురోజుల పూజాసప్తాహం కొనసాగుతున్నట్లు తెలిపారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్‌చెక్కిన 51 అంగుళాల పొడవు 150 నుంచి 200 కిలోల బరువున్న రామ్‌లల్లా విగ్రహాన్ని అయోధ్య గర్భగుడిలో ప్రతిష్టాపన చేసేందుకు వీలుగా గర్భగుడిలోకి చేర్చే ప్రధాన ప్రక్రియ గురువారం ముగిసింది.

ఈనెల 21వరకూ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రాణప్రతిష్టరోజునకూడా కొన్ని కార్యక్రమాలుంటాయని ట్రస్ట్‌ప్రతినిధులు తెలిపారు. రామాలయంలో ప్రాణప్రతిష్ట మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం ఒంటిగంటలోపు ముగుస్తుంది. అంతకుముందు బుధవారం ప్రధాన విగ్రహం ప్రతీకాత్మక ప్రతిరూపాన్ని ఆలయంలోకి తెచ్చారు. కలశపూజనిర్వహించారు. ప్రస్తుతం 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్టకు సంబంధించిన క్రతువులు నిర్వహిస్తున్నారు.



## జమ్మూకాశ్మీర్‌లో పేలిన ల్యాండ్‌మైన్

### ఆర్మీ జవాన్ మృతి

**శ్రీనగర్, జనవరి 18:** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) సమీపంలో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టడంతో పేలుడు సంభవించి భారత ఆర్మీ జవాను ప్రాణాలు విడిచాడు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. రాజౌరీ జిల్లా నౌషేరాలో నియంత్రణ రేఖ వెంబడి సైనికులు పెట్రోలింగ్‌లో ఉండగా ఒక జవాను ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో ప్రమాదవశాత్తూ అది ట్రిగ్గర్ అయింది. దీంతో పేలుడు సంభవించడంతో ముగ్గురు ఆర్మీ జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఉధంపూర్‌లోని కమాండ్ ఆసుపత్రికి తరలించగా, ఒక సైనికుడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే మరణించిన జవాన్ వివరాలను భారత ఆర్మీ వెల్లడించలేదు.

# ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు



### అది ఆ రెండు దేశాల అంతర్గత వ్యవహారం : భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడిన విషయం విదితమే. 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన రెండు స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులపై భారత్‌స్పందిస్తూ.. ఇది పూర్తిగా పాక్, ఇరాన్‌ల అంతర్గత వ్యవహారమని తెలిపింది. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని తేల్చి చెప్పిన విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకున్న చర్యలను అర్థం చేసుకోగలమని అన్నారు. అటు.. పాకిస్థాన్ కూడా ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేసింది. ఇరాన్ దాడుల్ని తీవ్రంగా పరిగణించిన పాక్.. ఇందుకు తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించినట్లుగానే క్షిపణి దాడులకు తెగబడింది. అయితే.. ఇరాన్‌లోని ఏడు ప్రాంతాల్లో బలూచ్ వేర్పాటువాద సంస్థలకు చెందిన శిక్షణ శిబిరాలే లక్ష్యంగా పాక్ దాడులు జరిపింది. అటు.. ఇరాన్ చేసిన దాడులకు నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాక్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో సంప్రదించేందుకు ఎన్నో మార్గాలు ఉండగా.. వాటిని కాదని ఇలా దాడులను ఎంచుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడింది.

మరోవైపు.. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్-అబ్దుల్లాహియా ఈ దాడులపై మాట్లాడారు. తమ దేశం 'ఇరానియన్ టెర్రరిస్ట్ గ్రూప్'ను లక్ష్యం చేసుకొని దాడులు చేసిందని.. సోదర దేశమైన పాకిస్థాన్ జాతీయుల్లో ఎవరినీ టార్గెట్ చేయలేదని స్పష్టతనిచ్చారు. కాగా.. ఇరాన్, పాక్ చేసుకున్న పరస్పర దాడుల్లో మొత్తం 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్లున్న అధికారులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా.. అమెరికా, చైనా దేశాలు సైతం ఈ దాడులపై స్పందించాయి. ఇరాన్ మూడు దేశాల సార్వభౌమ సరిహద్దులను 48 గంటల్లో ఉల్లంఘించిందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది. చైనా మాత్రం తటస్థ వైఖరిని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతను పెంచే చర్యలను నివారించాలని, తమ తమ ప్రాంతాలను శాంతియుతంగా ఉంచాలని ఇరుపక్షాలను కోరుతున్నామని చెప్పుకొచ్చారు.



# అయోధ్య ప్రారంభోత్సవం కోసం మోడీ అనుష్ఠానం ఇదే

**న్యూఢిల్లీ:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ అనుష్టానం పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నేలపై నిద్రపోతున్నారు.సాత్విక ఆహారం తీసుకోవడం కేవలం కొబ్బరి నీళ్లమాత్రమే తాగుతున్నారు. ఉదయం లేవగానే యోగా, వ్యాయామం ధ్యానం చేస్తూ గడుపుతున్నారు.'అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్న పుట్టించిట్లుగా భావిస్తున్నాను. ఈ ఘట్టం మనసును ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది.నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నారు అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచానికీ పవిత్ర సందర్భం' అని ప్రధాని మోడీ తెలిపారు.జనవరి 22న అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగనుంది.దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రధానితోపాటుగా దేశ విదేశాల నుండి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. ఆలయాన్ని నిర్మించిన కార్మికులు కుటుంబాలకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.వారిలో సామాన్యల నుంచి దేశాధినేతలున్నారు.

## 'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

### సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు



**న్యూఢిల్లీ, జనవరి 18:** కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితో పాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోద్రదా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. బిస్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యచేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈకేసులో 11 మంది దోషులు 15 యేళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం కొన్ని కథనాలు వెలువడ్డాయి.

## కృత్రిమ మేధలో ఐదు లక్షలమందికి టిసిఎస్ శిక్షణ




**న్యూఢిల్లీ, జనవరి 18:** ఐటిసేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మొత్తం వర్క్‌ఫోర్స్‌కు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఐదు లక్షలమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చి ప్రస్తుత అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. టిసిఎస్ ఇప్పటికే 250కిపైగా జనరేటివ్ కృత్రిమ మేధ ప్రాజెక్టుల్లో ఉంది. ప్రపంచంలోనే ఏకైక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణపొంది ఇంజనీర్ల సంస్థగా తయారుచేయాలని చూస్తోంది ఇప్పటికే టిసిఎస్ 1.50 లక్షలమంది ఉద్యోగులకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చింది. ఏడునెలల కాలంలోనే ఉద్యోగులకు ఈ విభాగంలో తర్ఫీదునిచ్చింది. టిసిఎస్ ఇటీవలే ఇందుకోసం ఎఐ ఎక్స్‌పీరియన్స్‌జోన్‌ను ప్రకటించింది. ఈ జోన్‌లో ఉద్యోగులు, అభ్యర్థులకు అభ్యాసపూర్వక శిక్షణతోపాటు వివిధ మేజర్ సంస్థలనుంచి వచ్చే ఆఫర్లలోకూడా అభ్యర్థులకు చేయూతనిస్తుంది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలనుంచి వచ్చే ఆఫర్లపరంగా ఇంజనీర్లకు పలు సూచనలు మార్గదర్శకాలతోపాటు తర్ఫీదు నిస్తుందని టిసిఎస్ ఎఐక్లౌడ్‌యూనిట్ హెడ్ శివగనేశన్ తెలిపారు. పారిశ్రామిక, ఐటి కార్పొరేట్ రంగంలో కృత్రిమ మేధకు అపార అవకాశాలున్నాయని అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభ్యాసపూర్వక శిక్షణ తర్ఫీదుతో ఇంజనీర్లను తయారుచేస్తున్నట్లు తెలిపారు. వర్క్‌ఫోర్స్‌కు ముందు శిక్షణ ఇవ్వడం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకుపోవడం వంటి అంశాలపై కీలక శిక్షణ ఇస్తోంది. జనరేషన్ అడాప్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై గడచిన ఏడునెలలుగా 1.50 లక్షలమందికి శిక్షణ ఇచ్చినట్లు శివగనేశన్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవం ఉన్న వర్క్‌ఫోర్స్ సంస్థగా టిసిఎస్‌ను రూపొందించనున్నట్లు టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ అధికారి హానయరిక్ విన్ తెలిపారు.

## రామమందిర వేడుక సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే హాలిడే

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరో నాలుగు రోజుల్లో ప్రాణప్రతిష్ట నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ వేడుక దృష్ట్యా జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సగం రోజు మాత్రమే పనిచేస్తాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ప్రకటించింది. రామ్ లల్లా ప్రాణప్రతిష్ట వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా దేశంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు జనవరి 22న మధ్యాహ్నం 2.30 వరకు మూసిఉంటాయి అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత శాఖ పేర్కొంది. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రోజు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ప్రధానిమోడీ పర్యటనకు 22 వేలమందితో బందోబస్తు

**చెన్నై, జనవరి 18:** ప్రధానిమోడీ పర్యటనకోసం గ్రేటర్ చెన్నై నగర పోలీసులు 22 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. శుక్రవారం ప్రధానిమోడీ చెన్నై పర్యటనకు వస్తున్నారు. ఆరవ ఖేలో ఇండియా యువ క్రీడోత్సవాలను ప్రారంభిస్తారు. పెరియామెట్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ క్రీడలనుప్రారంభిస్తారు. గ్రేటర్‌చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్‌రాథోర్ ప్రత్యేక భద్రతా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్‌యూనిట్లు, సాయుధ రిజర్వు, కమాండో ఫోర్స్, పోలీస్ సిబ్బందిని మోడీ పర్యటన బందోబస్తుకు వినియోగిస్తున్నారు. వీటితోపాటు తమిళనాడు స్పెషల్‌పోలీస్ సిబ్బందిని కూడా బందోబస్తుకు నియమించారు.

ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు రాథోర్ చెప్పారు. నగరంలో మోడీ పర్యటన రూటులో రెడ్‌జోన్లను కూడా గుర్తించారు. అలాగే కొన్ని ముఖ్య కీలకకేంద్రాలను కూడా గుర్తించి ఆప్రాంతాల్లో నోఫ్లైడ్రోన్ జోన్‌లుగా ప్రకటించారు. ఇతర వైమానిక ఉపకరణాలు ఏవీకూడా మోడీ పర్యటన ఆసాంతం ఎగరకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటే ప్రధాని మోడీ అక్కడ పార్టీ పరమైన సమావేశంలోకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## శ్రీనగర్ కాల్పులకు యాసిన్‌మాలిక్ పర్యవేక్షణ

### ఢిల్లీకోర్టులో జెకెఎల్‌ఎఫ్ నేతను గుర్తించిన ప్రత్యక్ష సాక్షి

**న్యూఢిల్లీ, జనవరి 18:** జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 1990లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బం దిపై జరిగిన కాల్పుల్లో వేర్పాటు వాద నాయకుడు యాసిన్‌మాలిక్ ఉన్నాడని నాటి సంఘటన ప్రత్యక్ష సాక్షి కోర్టులో వాంగ్మూలం ఇచ్చాడు. ఐఎఎఫ్ అధికారి రవిఖాన్ మరో ముగ్గురు ఆనాడు యాసిన్ జరిపిన కాల్పుల్లో మృతిచెందారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1990 జనవరి 25న యాసిన్ మాలిక్ రావల్పోరా ప్రాంతంలో ఈ కాల్పులకు తెగబడినట్లు తేలింది.

ఐఎఎఫ్ సిబ్బందిలో ఒకరయిన రాజ్‌వర్ ఉమేశ్వర్ సింగ్ మాలిక్‌ను గుర్తుపట్టాడు. సిబిఐ విచారణలో భాగంగా వర్చువల్‌గా జరిపిన విచారణలో యాసిన్ మాలిక్‌ను గుర్తించినట్లు తేలింది.

మాలిక్‌ను 2018 నుంచి ఢిల్లీలోని తీహార్‌జైలులోఉంచారు. యాసిన్ మాలిక్ ఆధ్వర్యం లోని ఉగ్రవాదుల బృందం ఐఎఎఫ్ సిబ్బందిపై కాల్పులు జరిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
నిట్ నం. 2/EE/DB/R&B/JGWL/2024, తేది: 17.01.2024, 1) 2023-24 సంవత్సరానికి రోడ్స్‌కు 4 (నాలుగు) A.M. పనుల నిమిత్తం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. తదుపరి వివరాలకు @https://tender.telangana.gov.inను 20.01.2024 మ.3.00 గం. వద్ద. చివరి తేది: 27.01.2024 మ.3.30 గం. వరకు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
(R&B) డివిజన్, జోగులాంబ గద్వాల్
DIPR.No.2491-DP/CL/Advt/1/2023-24, తేది: 18.01.2024


శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము
గ్రా॥ చెరువుగట్టు, మం॥ నార్కట్‌పల్లి, జి॥ నల్లగొండ-508 254, తెలంగాణ
ఇ-మెయిల్: aceochervugattu@yahoo.in, ఫోన్: 9100023701, 702
టెండర్ కమ్ బహిరంగ వేలము ప్రకటన
లేఖ నెం: 86/ఎస్.పి.జె.ఆర్.ఎస్.డి./2023 తేది: 18-01-2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరుచునది ఏమనగా! శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు నందు ఈ దిగువ చూపబడిన కాలపరిమితికి ఈ దిగువ చూపబడిన వివిధ హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో తేది: 31-01-2024, బుధవారము రోజు ఉ.11.00 గంటల నుండి గట్టుపైన మహా మండపము నందు నిర్వహించుటకు నిర్ణయించబడును. ఇట్టి హెచ్-1 వేలము హక్కులకు మొదటగా బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు నిర్వహించబడును. మరియు ఎల్-1 టెండరు హక్కులకు సీల్డు టెండరు మాత్రమే నిర్వహించబడును. ఇట్టి హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులకు టెండరు షెడ్యూలు పొందిన వారు తేది: 31-01-2024 రోజున ఉ.11.00 గంటలకు దేవస్థా మహా మండపము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అట్టి సీల్డు టెండర్లను అదే రోజు మ.12.00 గంటలకు తెరువబడును.

| క్ర.సం. | వేలము వివరములు | డిపాజిట్టు (రూ) |
|---|---|---|
| | తేది: 01-02-2024 నుండి 31-03-2025 వరకు | |
| 1. | గట్టు క్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం.1 కిరాయి హక్కు | 1,00,000.00 |
| 2. | గట్టు క్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం.4 కిరాయి హక్కు | 1,00,000.00 |
| | తేది: 01-04-2024 నుండి 31-03-2025 వరకు | |
| 3. | వడి బియ్యం సేకరించుకొను హక్కు | 3,00,000.00 |
| 4. | గట్టు క్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం.2 కిరాయి హక్కు | 1,00,000.00 |
| 5. | గట్టు క్రింద అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం.3 కిరాయి హక్కు | 1,00,000.00 |
| | తేది: 01-02-2024 నుండి 31-03-2025 వరకు | |
| 6. | కూరగాయలు సప్లయి చేయు హక్కు | 20,000.00 |

ఇట్టి సీల్డు టెండరులో పాల్గొనుటకు ఆసక్తి కలవారు తేది: 29-01-2024 మరియు 30-01-2024 రోజులలో కార్యాలయ పనివేళలు ఉ.10.00 గంటల నుండి సా.5.00 గంటల వరకు ఒక్కొక్క షెడ్యూలుకు రూ.500/- చెల్లించి రశీదు పొందగలరు. ఇట్టి టెండర్లకు సంబంధించిన పూర్తి వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో అడిగి తెలుసుకొనగలరు. లేదా దేవస్థాన ఫోన్ నెం.91000 23701, 9491000701లను సంప్రదించగలరు.
సం/- ఎస్. నవీన్, కార్యనిర్వహణాధికారి
DIPR.No.9545-PP/CL/Advt/1/2023-24, తేది: 18.01.2024

# జాంబియాలో కలరా విజృంభణ

## 400 మంది మృతి, 10వేల మందికి సోకిన వ్యాధి



**లుసాకా, జనవరి 18:** ఆఫ్రికా దేశం అయిన జాంబియా కలరా విజృంభణతో వణికిపోతోంది. రోజురోజుకు కలరావ్యాధి వ్యాప్తి ఎక్కువ కావడంతో అక్కడి ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కలరా సోకిన వారి సంఖ్య ఆ వ్యాధి సోకి చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం అక్కడ తీవ్ర సంచలనంగా మారుతోంది. తాజాగా విస్తరిస్తున్న కలరా కారణంగా జాంబియాలో మృతిచెందదిన వారి సంఖ్య 400 దాటింది. మరో 10 వేల మందికి సోకినట్లు జాంబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు. కలరా భయంతో జాంబియాలోని పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం కట్టడి చర్యలను ముమ్మరం చేసింది. గతేడాది అక్టోబర్ నెలలో జాంబియాలో కలరా వ్యాప్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆ దేశంలో 412 మంది మరణించగా 10,413 కేసులు నమోదయ్యాయి.

దేశంలోని సగం జిల్లాలు, 10 ప్రావిన్సుల్లోని తొమ్మిదింటిలో కలరాను కనుగొన్నట్లు జాంబియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2 కోట్ల జనాభా ఉన్న జాంబియాలో రోజుకు 400 కంటే ఎక్కువ కలరా కేసులు నమోదవుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే జాంబియాలో కలరాని నివారించేందుకు సామూహిక టీకా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. దీంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. కలరా సోకి తీవ్ర అవస్థలు పడుతున్న రోగులకు దేశ రాజధాని లుసాకాలో ఉన్న భారీ ఫుట్‌బాల్ స్టేడియంలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసింది. బాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సోకితే తీవ్రమైన డయేరియాకు కారణం అవుతుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 2023 ప్రారంభం నుంచే మలావీ, మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాల్లో కలరా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో అతీ తీవ్రమైన కలరా వ్యాప్తి 2023లో మలావీ దేశంలో అత్యంత దారుణంగా ఉందని గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నైజీరియా, ఉగాండా, దేశాలతో పాటు మరో 30 దేశాలు గత కొన్ని యేళ్లుగా కలరా విజృంభణకు గురయ్యారని తెలిపింది. ఎన్నోసార్లు కలరా వ్యాప్తి చెందింది. అయితే ఇందులో ఎక్కువ కేసులు రాజధాని లుసాకాలోనే నమోదు కావడం సంచలనంగా మారింది. 60 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఫుట్‌బాల్ స్టేడియాన్ని జాంబియా ప్రభుత్వం తాత్కాలిక ఆసుపత్రిగా మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి జాంబియాకు దాదాపుగా 14 లక్షల కలరా డోసుల వ్యాక్సిన్ అందింది. త్వరలోనే మరో 2 లక్షల డోసులు వస్తాయని జాంబియా అధికారులు అంచనావేస్తున్నారు.



గురువారం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాలరాజ్‌గౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్ తదితరులు

# బిసి, కుల వృత్తిదారులకు ప్రత్యేక ప్యాకేజీలు కేటాయించండి

- డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు గౌడ కల్లుగీత సంఘాల జెఎసి వినతి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** వచ్చేబడ్జెట్‌లో బిసిలకు, కుల వృత్తిదారులకు ప్రత్యేక ప్యాకేజీ పెట్టి 20వేలకోట్ల బడ్జెట్ కేటాయించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ కోరింది. ఈమేరకు గురువారం చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం డిప్యూటీ సిఎంను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా రాష్ట్రంలోని గౌడ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రమాదంలో మరణించిన, అంగవైకల్యం చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాలు 2 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ మెనిఫెస్టోలో పెట్టిన విధంగా గీతకార్మికుల భీమాను 5లక్షల నుంచి 10లక్షలకు పెంచి విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా భట్టి స్పందిస్తూ త్వరలో పెట్టబోయే బడ్జెట్‌లో బిసిలకు, కుల వృత్తిదారులకు ప్రత్యేక ప్యాకేజీ పెట్టి పెద్దపీట వేస్తామన్నారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, బడుగు బలహీనవర్గాల ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యెలికట్టె విజయ్‌కుమార్, బాలగోని వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# మొండి బకాయిలపై కఠిన చర్యలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించిన మొండి బకాయిలతో పాటు వ్యవసాయేతర రుణాలను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హెచ్చరించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రుణాలను నియమ, నిబంధనల ప్రకారం మంజూరు చేయాలన్నారు. అలాగే సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న రుణాలపై తగిన చర్యలు తీసుకోవాలని టెస్కాబ్‌ను ఆదేశించారు. సహకార సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారం రోజుల్లో రుణాలను తీర్చని వారితో పాటు, వాటిని వసూలు చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాగా ప్రస్తుత యాసంగి సీజనుకు గాను తెలంగాణలో 8.59 లక్షల టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇందులో 4.67 లక్షల టన్నుల యూరియా, 69 వేల టన్నుల డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డిఎపి), 2.81 లక్షల టన్నుల కాంప్లెక్స్, 29 వేల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్ (ఎంఒపి), 13 వేల టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) ఉన్నాయని చెప్పారు.గత ఏడాది ఇదే సమయానికి 7.02 లక్షల టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచగా, దాంతో పోలిస్తే ఈ సారి 22 శాతం అధికమని పేర్కొన్నారు. యూరియాపై రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.

# 22న అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలి

## దేవాదాయ శాఖ కమిషనర్‌కు విహెచ్‌పి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిరం ప్రారంభం సందర్భంగా ఈనెల 22న తెలంగాణలోని దేవాలయాలన్నింటిలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌ను కలిసి వినపత్రం సమర్పించింది. అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రారంభం బాల రాముడి ప్రాణ ప్రతిష్ట చేస్తున్న శుభ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతీ మందిరం శుద్ధి చేసి అందంగా ముస్తాబు చేయాలని కోరారు.

అలాగే, అన్న ప్రసాదం వితరణ చేయాలనీ, ప్రతీ దేవాలయంలో ఎల్ఈడీలు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాలు తెరచి ఉంచి సాయంత్రం సూర్యాస్తమయం తరువాత భక్తి శ్రద్ధలతో దీపారాధన నిర్వహించాలని సూచించారు. దీనికి సంబంధించి రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. కాగా, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ స్పందిస్తూ విహెచ్‌పి విజ్ఞప్తిని దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతాననీ, తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ శాఖ కమిషనర్‌ను కలిసిన విహెచ్‌పి బృందంలో రాష్ట్ర కార్యదర్శి పదరీనాథ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, ప్రచార ప్రముఖ్ బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు, కో కన్వీనర్ జీవన్ పాల్గొన్నారు.

# హంతకులే సంతాప సభ పెట్టినట్లుగా కెటిఆర్ వ్యాఖ్యలు

## మంత్రి పొన్నం కౌంటర్

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచ్‌లను పనుల పేరుతో సస్పెన్షన్‌ల పేరుతో వేధించి ఇప్పుడు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్‌కు పొన్నం కౌంటర్ ఇచ్చారు. సర్పంచ్‌లకు కరోనా కారణంగా బిల్లులు చెల్లించలేక పోయామనీ, ఈ సర్కారు ఇవ్వని పక్షంలో వారి పక్షాన గొంతు విప్పుతామని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. 10 సంవత్సరాల మీ పాలనలో సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నది నిజం కాదా ? అని ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాఖ్యలు హంతకులే సంతాప సభ పెట్టినట్లుందని వ్యాఖ్యానించారు. మీ హయాంలో సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.1100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారనీ, బీఆర్ఎస్ హయాంలో 20 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తమ హయాంలో 1858 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామనీ, కొత్తగా 9,355 గ్రామ పంచాయతీ సెక్రటరీలను నియమించామని తెలిపారు. అలాగే, స్థానికసంస్థల అభివృద్ధి కోసం నూతనంగా అడిషనల్ కలెక్టర్ పోస్టును కూడా సృష్టించామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

రామమందిర ప్రారంభోత్సవానికి

# రాష్ట్రపతి ముర్మును ఆహ్వానించకపోవడం దురదృష్టకరం

## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడం దారుణం అని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాముడు సీతా సమేతంగా అడువుల్లో జీవించినపుడు శబరి అనే ఆదివాసి మహిళ ఆకలి తీర్చింది అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రపతి హోదాలో ఉన్న ఒక ఆదివాసి మహిళను భర్తలేని ఒంటరి మహిళగా చూడటం తగదు ఆమెను ఆహ్వానించకపోవడం అమమానపరచడమే అని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఆదివాసీలను అవమాన పరచడం బిజెపికి అలవాటుగా మారిందని రాములు విమర్శించారు. మోడీకి భార్యలేదు మరి ఆయనను ఎందుకు ఈ కార్యక్రమానికి పిలుస్తున్నారని ప్రశ్నించారు. ఆదివాసిలను అవమాన పరిచిన బిజెపి మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈప్రెస్ మీట్‌లో జగన్‌లాల్ నాయక్, మంగిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో సమగ్ర మార్పులు

## ప్రజలకు మరింత మెరుగైన సేవలే లక్ష్యం

### ఆర్టీఓ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రవాణ శాఖలో ప్రక్షాళనను చేపట్టి సమగ్ర మార్పులు చేయనున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంస్థ ద్వారా సేవలు అందించాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు వెళ్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో ఆరు ఎకరాల విస్తీరణంలో రూ.2.15 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులను వెచ్చిస్తూ రామోజీ ఫౌండేషన్ నూతనంగా నిర్మించిన ఆర్టీఓ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నేటి సమాజంలో సగటు మనిషి జీవితంతో పోలిస్తే, వాహనాల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోందన్నారు. 2014లో 71లక్షలకే పరిమితమైన వాహనాల సంఖ్య, నేడు కోటి 60లక్షలు దాటిందంటే వాహనాలకు చేరిందన్నారు. వాహనాల సంఖ్యకు అనుగుణంగానే రోడ్డు భద్రత అంశాన్ని కూడా ప్రతి ఒక్కరూ అంతర్భాగంగా మల్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనిపక్షంలో ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందన్నారు. ప్రయాణం ఎంత అవసరమో, భద్రత కూడా అంతే ముఖ్యమని మంత్రి చెప్పారు. రవాణశాఖ ద్వారా ప్రతి పౌరుడికి డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ ఇత్యాధి రూపాల్లో మెరుగైన సేవలందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చిందని, ఈ పథకం అమల్లోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 9 కోట్ల జీరో వ్యాల్యూ టికెట్స్ జారీ చేయడం జరిగిందన్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా రామోజీ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా ప్రాంతీయ రవాణ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అతిత్వరలో మున్సిపల్ కార్యాలయాన్ని ఏర్పాటుచేసి నియోజకవర్గ ప్రజల అవసరాలకై అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో రామోజీ ఫౌండేషన్ ప్రతినిధి విజయేశ్వరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మల్లేషం, దయానంద్, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

# భవిష్యత్‌లో డిజిటల్ విద్యకు మరింత ప్రాధాన్యత

## ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద (తార్నాక), జనవరి 18, ప్రభాతవార్త:** భవిష్యత్‌లో డిజిటల్ విద్యకు మరింత ప్రాధాన్యత ఉంటుందని ఉన్నతవిద్య శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. గురువారం ఒయు దూర విద్యా కేంద్రంలో డిజిటల్ విద్య, మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్.. మూక్స్ అనే అంశంపై సిఇసి, ఇఎమ్మార్సీ నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయస్థాయి కార్యశాలకు ఆయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిజిటల్ విద్య అవసరాల్లో నాలుగోవంతు తెలంగాణ తీర్చనుందన్నారు. ఉస్మానియా ఇఎమ్మార్సీ డిజిటల్ ద్వారా విద్యావిధానికి ప్రాధాన్యత నిస్తున్న సీఈసీ డైరెక్టర్ ప్రొ.జగత్ భూషణ్ నడ్డాకు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సీఈసీ డైరెక్టర్ ప్రొ.జగత్ భూషణ్ నడ్డా మాట్లాడుతూ డిజిటల్ విద్య డ్రాపౌట్లకు ప్రత్యామ్నాయంగా నిలుస్తుందన్నారు. ఫీచర్ ఫిల్మ్‌లు, డాక్యుమెంటరీలు, ఎంఒఒసీల ద్వార ఎన్నో అంశాలపై పట్టు సాధించవచ్చన్నారు. ఇఎమ్మార్సీ ద్వారా చేపట్టిన డిజిటల్ విద్యా ప్రాజెక్టుల వివరాలను డైరెక్టర్ రఘుపతి వెల్లడించారు. కార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి. మల్లేశం, ప్రొ.రాములు, ప్రొ.రాజేంద్ర నాయక్, ప్రొ.శ్రీనగేష్, ప్రొ.పాట్రిక్ తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ కుటుంబానికి టిఎస్ఆర్టీసి అండ

## యుబిఐ రూ.40 లక్షల ఆర్థిక సాయం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కండక్టర్ కుటుంబానికి టీఎస్ఆర్టీసీ అండగా నిలిచింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించింది. గురువారం హైదరాబాద్ బస్ భవన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండూరు డిపోకు చెందిన కండక్టర్ కుటుంబానికి చెక్కును బ్యాంకు అధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ అందజేశారు. ఈ ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద కనీసం రూ.40 లక్షలు యూబీఐ అందజేస్తోంది. రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించడంపై కండక్టర్ లక్ష్మణ్ భార్య జ్యోతి, కుమారుడు అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# తమ్మినేనిని పరామర్శించిన ఉపముఖ్యమంత్రి భట్టి

## మందులకు స్పందిస్తున్నారు.. మెరుగవుతున్న ఆరోగ్యం : వైద్యులు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** గుండెనొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని భట్టి ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి వెంట మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ అజ్మతుల్లా ఉన్నారు. అంతకుముందు రెవెన్యూ, గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



**త్వరగా కోలుకోవాలి: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్**

సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోలుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. తమ్మినేని అనారోగ్యానికి గురయ్యారని తెలిసి బాధపడ్డానని పవన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ్మినేని ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయనకు చికిత్స అందిస్తున్న వైద్యులు ప్రకటించారు. మందులకు ఆయన స్పందిస్తున్నారని.. వేగంగా కోలుకుం టున్నారని అన్నారు. బీపీ, పల్స్ లెవల్స్ సాధారణస్థితికి చేరుకుంటు న్నాయని.. తాను స్వయంగా 50 శాతానికిపైగా శ్వాస తీసుకుంటున్నారని తెలిపారు.

# మహిళలకు ఉచిత బస్సుప్రయాణం పథకాన్ని రద్దు చేయండి

## హైకోర్టులో పిల్

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని రద్దు చేయాలని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. నగరంలోని ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి హరేందర్ ఈ పిల్ దాఖలు చేశారు. నవం బర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహి ళలకు మాత్రమే ఉచిత ప్రయాణం కల్పిస్తూ జీవో నంబర్47 ను జారీ చేసిందని, ఇది ఒక రకంగా వివక్ష చూపడమేనని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ 8 న జారీ చేసిన ఈ ఉత్తర్వులను కొట్టి వేయాలని అభ్యర్థించారు. ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన తర్వాత మహిళల రద్దీ బాగా పెరిగిందని, టికెట్లు తీసుకున్న పురుషులకు సీట్లు దొరకడం లేదని, తరచుగా గోడవలు జరుగుతున్నాయని, ఆర్థికంగా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసి) పై కూడా భారం పడుతుందని, ఇప్పటికే నష్టాల్లో ఉన్న సంస్థకు తీరని నష్టం జరుగుతుందని నివేదించారు. ప్రజలు కట్టిన పన్నులను ఉచిత బస్సు ప్రయాణానికి వినియోగించడం సరికాదని కోర్టుకు విన్నవించారు. అంతేగాన ఆర్టీసీ వ్యవహారాలపై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అయినప్పటికీ సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పుడు నిర్ణయం తీసుకుని ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తోందని విజ్ఞప్తి చేశారు.

హనుమాన్ సినిమా హీరో తేజ సజ్జను

# అభినందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** హనుమాన్ సినిమా హీరో తేజ సజ్జను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. గురువారం న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా సజ్జ కలిసారు. దేశ వ్యాప్తంగా సినిమా విజయవంతం కావడం, సూపర్‌హిట్ కావడం సంతోషంగా ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. అయోధ్యలోని శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా భవ్య రామ మందిరానికి ప్రతి టికెట్ నుంచి రూ.5లు విరాళంగా ఇవ్వడం అభినందించదగిన విషయం అని కేంద్ర మంత్రి అన్నారు.

# కొత్తగా ఎంపికైన జూనియర్ సివిల్ జడ్జిలకు బేసిక్ కోర్సులు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** నేరుగా నిర్వహించిన నియామకాల (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ) ద్వారా జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికైన 37 మందికి తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. ఈ తరగతులు ఈ నెల 7 న ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 6 వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా రెగ్యులర్‌గా ఇచ్చే శిక్షణతో పాటు కొన్ని ముఖ్యాంశాలపై గెస్ట్ స్పీకర్లతో సెమినార్లు కూడా నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన శిక్షణా తరగతుల్లో ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌పై సిటి సివిల్ కోర్టు రెండవ అదనపు చీఫ్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న వారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అదే విధంగా 20 వ తేది జరిగే సెమినార్‌లో కమర్షియల్ కోర్టు చట్టంపై రంగారెడ్డి జిల్లా ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి డాక్టర్ కె పట్టాభిరామారావు మాట్లాడుతారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పనులు నిలిపివేస్తాం

## సర్కారు స్పందించకపోతే పోరాటం ఉధృతం: జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు



ధర్నా చేస్తున్న జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 18, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో పనులను నిలిపివేస్తామని జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి జీహెచ్ఎంసీ సీనియర్ కాంట్రాక్టర్లు గుంటి సాయికిరణ్, ఎస్.భాస్కర్‌రావు, ఆర్.హనుమంత్‌సాగర్, పి.శ్రీశైలం, హుస్సేన్, రమేష్, జి.శ్రీనివాసరెడ్డి, ముజీబ్ తదితరులు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 30 సర్కిళ్లు ఉన్నాయని, ప్రతి సర్కిల్‌లో 50 నుండి 60 మంది కాంట్రాక్టర్లు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. గత ఫిబ్రవరి నెలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని, నూతన ప్రభుత్వానికి కూడా మా గోడు వినిపించామని అయినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే మా బిల్లులు చెల్లిస్తే జీహెచ్ఎంసీ పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధిలో భాగస్వాములవుతామని, లేదా పనులను ఆపివేసి, అభివృద్ధిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు పెద్దఎత్తున హాజరయ్యారు.

# నాసిరకం నిర్మాణంతో కుప్పకూలిన బ్రిడ్జిశ్లాబ్



గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జి నాసిరక నిర్మాణంతో కూలిన బ్రిడ్జి శ్లాబ్

**వైరా, జనవరి 18, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జి నాసిరక నిర్మాణంతో బ్రిడ్జి స్లాబ్ కూలిపోయింది. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను హెచ్‌డి ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు బ్రిడ్జి స్లాబ్‌ను వేస్తుండగా కుప్పకూలిపోవడంతో దానిమీద ఉన్న కూలీలు ప్రాణాలు రక్షించుకునేందుకు బ్రిడ్జిపై నుంచి కిందికి దూకేశారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పెద్ద పెనుప్రమాదం తప్పింది.

నాసిరకం ఇనుప రాడ్లు, నాసిరకం పనులు నిర్మాణం చేయడం వల్లే ఈ బ్రిడ్జి కూలిందని స్థానికులు ఆరోపించారు. ఖమ్మం నుంచి దేవరపల్లి వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారికి 33 కిలోమీటర్ల వరకు రూ.772కోట్లు నిధులు కేటాయించారు. ఈ పనులను గత ఏడాది నుంచి పనులు ప్రారంభించారు.

ముందుగా పలు ప్రాంతాల్లో బ్రిడ్జిలను నిర్మాణం చేపడుతూ రహదారి పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రీన్‌ఫీల్డ్ వర్క్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ కరువైందని నాసరికంతో పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. నిర్మాణంలోనే ఇలా జరిగితే పూర్తయ్యేసరికి ఎన్ని ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు ఆరోపించారు. ప్రమాద సంఘటన స్థలాన్ని నేషనల్ హైవే అధికారులు, పోలీసులు పరిశీలించారు.

# దేశంలో మరిన్ని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు



హైదరాబాద్ బేగంపేటలో గురువారం 'వింగ్స్ ఇండియా 2024' ప్రదర్శన దృశ్యం

≫ వచ్చిన బోయింగ్ 777ను ఒక్కసారైనా చూడాలంటూ సందర్శకులు బేగంపేట విమానాశ్రయానికి క్యూ కట్టారు. బేగంపేట విమానాశ్రయంలో నేటి నుంచి ప్రారంభమైన వింగ్స్ ఇండియా 2024 షో కు మొదటి రోజున సందర్శకులు పెద్ద ఎత్తున తరలి రావడంతో బేగంపేట విమానాశ్రయం ఎంతో సందడిగా మారింది. వింగ్స్ ఇండియా 2024 ప్రదర్శనను కేంద్ర పౌర విమాన యాన, ఉక్కుశాఖా మంత్రి జ్యోతిరాదిత్యా చేతుల మీదుగా ప్రారంభించారు. పౌర విమాన యాన శాఖ ఆధ్వర్యంలో ఈ వైమానిక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్లు, హైవేల శాఖా సహాయ మంత్రి జనరల్ వీకే సింగ్, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి లు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన 4 రోజుల పాటు (18నుంచి 21) జరగనుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న ఇందులో భారీ విమానాలు, ఛార్టెర్డ్ ఫ్లైట్స్, హెలికాప్టర్లు, డ్రోన్లను ప్రదర్శించనున్నారు. వింగ్స్ ఇండియా 2024ను ప్రారంభించిన కేంద్రమంత్రి జ్యోతిరాదిత్యా సింధియా మాట్లాడుతూ పౌర విమాన యాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. గడచిన రెండేళ్లలో ప్రయాణీకుల సంఖ్య 260మిలియన్లు పెరిగిందన్నారు. దానికి తగినట్లుగా ఎమౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గత పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. ముంబాయి, ఢిల్లీలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. ఇదే తరహాలో మరిన్ని నిర్మించాలని యోచిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలియజేసారు. ఉడాన్ పథకం కింద జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రయాణాలు అమలు చేస్తున్నామని అన్నారు. కాశ్మీర్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని అన్నారు. డ్రోన్‌లకు డిమాండ్ పెరగడంతో మహిళా పైలట్లను శిక్షణ నిచ్చి తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. వింగ్స్ ఇండియా 2024సందర్భంగా పలు విమానయాన సంస్థల మధ్య ఒప్పందాలు జరిగాయన్నారు. అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ లో వింగ్స్ ఇండియా 2024 ప్రదర్శన సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందన్నారు. ఏరోస్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలమన్నారు. డ్రోన్ పైలట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని, వ్యవసాయం, అత్యవసాలు, శాంతి బద్రతల్లో డ్రోన్లు వినియోగిస్తున్నామని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

వింగ్స్ ఇండియా 2024 ప్రదర్శన మొదటి రోజు బేగంపేట విమానాశ్రయానికి భారీగా తరలి వచ్చిన సందర్శకులు ప్రదర్శనలో ఉంచిన విమానాలు, స్టాల్స్‌లో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేసారు. రెండు సీట్లు ఉన్న డ్రోణి సిటీలోని రద్దీ ట్రాఫిక్ నుంచి నగరానికి అవతల ప్రాంతానికి చేరుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో దీన్ని వినియోగించుకునేందుకు ఎంతో ప్రయోజనం గా ఉంటుందని, దీనికి సంబంధించిన యూనిట్ ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు ఏటుకూరు రోడ్డులో ఉందని నాట్స్ మేనేజింగ్ డైరక్టర్ అభిరామ్ చావా తెలియజేసారు.

వింగ్స్ ఇండియా 2024 ప్రదర్శనలో బోయింగ్ 777 ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది. మొదటి రోజు వింగ్స్ ఇండియా 2024లో సారంగ్ బృందం నిర్వహించిన విన్యాసాలు సందర్శకులను అబ్బుర పరిచాయి. ఐదుగురు బృందం ఉన్న ఈ ప్రదర్శన సందర్శకులను ఎంతో ఉత్సాహపరిచింది. గురువారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2గంటల వరకు, తిరిగి సాయంత్రం గం 4.15నుంచి గం 5వరకు జరిగాయి. 19న ఉదయం గం 11 నుంచి గం 12లవరకు , మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2గంటల వరకు సాయంత్రం గం 4.15ని నుంచి గం 5వరకు విన్యాసాలు ఉంటాయి. 20, 21తేదీలలో సాధారణ సందర్శకులను లోపలికి అనుమతించనున్నారు. టికెట్ రూ 750లుగా నిర్ణయించారు. బుక్‌మైషో, యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా విమానాలు, హెలికాప్టర్ విన్యాసాలతో పాటు ఈ ఏడాది మొట్ట మొదటి సారిగా సాయంత్రం సమయంలో డ్రోన్ షో చేసారు. మొట్ట మొదటి సారిగా చేపట్టిన డ్రోన్ షోకు భారీ ఎత్తున సందర్శకుల నుంచి స్పందన లభించింది. మొట్ట మొదటి సారిగా డ్రోన్ షో నిర్వహించడం అధ్భుతమైన అనుభూతిని కలిగించిందని సందర్శకులు ఆనందంవ్యక్తం చేసారు.

# ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కొనసాగింపు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్ 10న జారీ చేసిన జీవో ఆర్‌టీ నంబర్ 1624లో రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, డైరక్టర్ నామినేటెడ్ పోస్టులను రద్దు చేస్తున్నట్టు జారీ చేసిన జీవోలో ఉన్న ఉన్నత విద్యా శాఖకు సంబంధించి ఉన్నటువంటి సీరియన్ నంబర్ 16, 17లను తొలగిస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం జీవో ఆర్‌టీ నంబర్ 96ను జారీ చేశారు. దీంతో గత నెల రోజులుగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌ల తొలగింపుపై క్లారిటీ వచ్చింది. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ఆర్‌టీ నంబర్ 1624 నుంచి ఉన్నత విద్యా శాఖకి చెందిన జీవోలను తొలగించింది. దీంతో ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా కొనసాగిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వై వెంకటరమణ యధావిధిగా కొనసాగనున్నారు. ఉన్నత విద్యా శాఖ ఈ నెల 11న రాసిన లేఖ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వులో స్పష్టం చేశారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:18/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 622937
2nd Prize Rs.7000/- 42990
3rd Prize Rs.3500/-
00702 01997 07199 35313 45910
70677 73589 78443 79448 83335
4th Prize Rs.200/-
0450 0881 2182 6555 6782 6795 8454
8810 9079 9467
5th Prize Rs.100/-
0319 1100 1550 2359 2895 3320 3752
4401 5654 6012
6th Prize Rs.50/-
0052 1257 4024 5405 6300 7192 8652
0074 1605 4063 5526 6303 7295 8717
0207 1709 4163 5623 6384 7330 9062
0253 1795 4294 5644 6463 7359 9077
0289 1821 4321 5685 6501 7371 9137
0311 1963 4340 5728 6604 7622 9521
0477 2280 4617 5730 6630 7667 9532
0546 2474 4715 5766 6656 7907 9687
0626 2882 4766 5885 6989 7964 9750
0675 3039 4789 6043 7009 8023 9887
0814 3146 4844 6124 7040 8259
0871 3199 4982 6152 7134 8432
1049 3267 5186 6204 7142 8496
1166 3351 5197 6227 7157 8517
1245 3748 5375 6273 7166 8616

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 197202
2nd Prize Rs.7000/- 05877
3rd Prize Rs.3500/-
07677 12577 17660 24880 31645
31689 51354 56780 64749 70860
4th Prize Rs.200/-
1103 1159 1402 2837 3338 4112 4834
7055 8457 8884
5th Prize Rs.100/-
0455 1169 2241 2388 5272 5414 5469
6225 9731 9979
6th Prize Rs.50/-
0288 1305 2887 4176 5785 7167 9068
0489 1473 2889 4317 5841 7187 9085
0569 1600 3091 4323 6179 7374 9155
0582 1612 3261 4387 6349 7439 9161
0656 1622 3385 4459 6369 7795 9473
0705 1668 3412 4605 6412 7821 9489
0790 1682 3419 4673 6747 7955 9819
0793 1686 3421 4737 6923 8056 9822
0835 1967 3428 4835 6949 8310 9836
0956 2064 3473 4861 7003 8590 9863
1013 2083 3558 4878 7010 8744
1024 2225 3621 4904 7023 8869
1066 2399 3662 4943 7044 8905
1156 2801 3734 5263 7081 9044
1173 2816 3996 5608 7158 9051

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:18/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 996758
2nd Prize Rs.7000/- 30140
3rd Prize Rs.3500/-
03163 25488 30145 43379 46982
48603 50328 55020 73507 89321
4th Prize Rs.200/-
1081 1118 3844 4381 4550 5007 7001
8870 9076 9264
5th Prize Rs.100/-
0362 2212 2777 2843 3836 5851 8676
8690 9380 9901
6th Prize Rs.50/-
0148 1637 3271 4410 5373 7090 8751
0268 1652 3342 4439 5376 7499 8775
0667 1684 3427 4445 5582 7526 9016
0817 1731 3448 4498 5768 7620 9133
0891 2329 3453 4714 5789 7662 9445
0903 2394 3525 4788 5906 7828 9533
0934 2418 3568 4818 5912 7959 9766
0981 2504 3680 4828 5955 8167 9936
1167 2614 3769 4953 6116 8198 9943
1190 2651 3982 5002 6163 8281 9961
1260 2774 4015 5083 6357 8321
1345 2881 4062 5125 6371 8368
1394 3121 4073 5226 6457 8464
1458 3152 4088 5281 6623 8554
1633 3270 4147 5321 6756 8564

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 254579
2nd Prize Rs.7000/- 48098
3rd Prize Rs.3500/-
13261 14530 22723 29625 37381
53331 54697 63496 70815 74194
4th Prize Rs.200/-
0041 0804 1151 4866 6128 6797 6956
8585 9383 9975
5th Prize Rs.100/-
0230 0743 2087 2893 4772 4857 6395
6666 9610 9765
6th Prize Rs.50/-
0191 1984 3186 4720 6274 7398 9173
0413 2047 3376 4940 6309 7430 9311
0434 2123 3690 4944 6380 7702 9363
0639 2241 3745 4945 6706 7726 9443
0665 2270 3930 5051 6848 7932 9570
0832 2341 4070 5213 6873 7937 9581
1102 2352 4071 5371 6927 8161 9814
1307 2386 4111 5547 6932 8369 9870
1375 2553 4382 5593 6958 8473 9918
1564 2748 4399 5623 6968 8555 9951
1660 2753 4497 5760 7086 8592
1693 2770 4517 5912 7119 8956
1779 2905 4566 6048 7359 9078
1864 2977 4617 6122 7362 9102
1909 3089 4653 6237 7367 9148

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:18/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 464103
2nd Prize Rs.7000/- 81261
3rd Prize Rs.3500/-
22861 23624 23886 26720 44250
48256 48882 54769 65742 90295
4th Prize Rs.200/-
0018 2281 4995 7732 7914 8683 9135
9207 9469 9810
5th Prize Rs.100/-
0100 0444 0445 0887 2549 3170 3294
4409 4498 5865
6th Prize Rs.50/-
0101 1343 3041 4035 5911 7802 9310
0213 1373 3096 4350 6072 7817 9387
0219 1392 3107 4538 6140 7853 9539
0290 1597 3194 4557 6182 7893 9541
0320 2124 3219 4756 6397 8230 9603
0324 2133 3470 4916 6579 8321 9625
0377 2149 3562 5032 6707 8545 9687
0681 2261 3590 5177 6858 8593 9758
0856 2405 3753 5206 6941 8956 9803
0862 2440 3802 5256 7099 8960 9986
1042 2550 3837 5287 7168 9012
1073 2731 3849 5322 7333 9056
1077 2774 3870 5518 7632 9095
1099 2838 3975 5642 7742 9103
1130 2948 3990 5889 7798 9281

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 371734
2nd Prize Rs.7000/- 98298
3rd Prize Rs.3500/-
07874 24786 49638 51678 52766
57502 82846 92962 93624 98429
4th Prize Rs.200/-
1098 2045 2607 3901 4324 5997 6271
6283 7956 9986
5th Prize Rs.100/-
2408 2444 4709 4881 5027 5357 5632
6809 8384 9249
6th Prize Rs.50/-
0157 2356 3376 5138 6855 8100 9092
0215 2360 3401 5207 6878 8345 9167
0420 2370 3646 5325 6994 8405 9239
0577 2412 3650 5467 7038 8406 9314
0941 2452 3733 5508 7075 8416 9422
0955 2661 3992 5537 7080 8464 9589
1002 2670 3999 5650 7085 8468 9680
1056 2734 4022 5836 7248 8547 9731
1179 2780 4217 5905 7533 8591 9868
1310 2908 4461 5965 7627 8733 9934
1518 3089 4520 6095 7677 8775
1764 3114 4858 6115 7749 8821
1983 3188 4949 6132 7797 8842
2135 3213 4997 6713 7873 8959
2292 3325 5005 6793 8065 9026

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:18/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 737716
2nd Prize Rs.7000/- 05096
3rd Prize Rs.3500/-
29398 32980 40684 49243 55295
80977 85238 85549 90911 91630
4th Prize Rs.200/-
0430 0620 0676 0770 0900 3269 3910
7383 8677 9522
5th Prize Rs.100/-
0847 1188 1938 2711 2968 3239 4367
5106 6423 7595
6th Prize Rs.50/-
0218 1942 3164 4075 5202 6388 8498
0233 2008 3280 4146 5354 6506 8669
0348 2043 3292 4219 5387 6577 8736
0361 2047 3309 4409 5422 6971 8748
0411 2296 3338 4449 5487 7145 8794
0626 2310 3470 4556 5511 7300 8941
1038 2335 3687 4571 5552 7466 9438
1273 2351 3701 4625 5591 7621 9567
1289 2380 3732 4700 5613 7662 9630
1389 2395 3756 4710 5771 7724 9698
1485 2535 3808 4825 5962 7920
1541 2662 3841 4888 6014 8013
1731 2739 3967 5019 6135 8063
1780 2816 4048 5050 6143 8110
1892 3012 4064 5092 6157 8447

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 514220
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
05003 11842 26277 27537 37597
39019 47242 50265 56273 76595
4th Prize Rs.200/-
0247 0322 0416 0674 2713 3329 4425
6283 8491 9833
5th Prize Rs.100/-
1695 2019 2494 4897 5091 6828 6938
7838 8904 9974
6th Prize Rs.50/-
0002 2082 3496 4907 6095 7726 8967
0249 2107 3626 4933 6099 7742 9113
0346 2114 3676 5078 6290 7746 9134
0553 2395 3784 5132 6446 7768 9538
0596 2447 3833 5139 6551 7826 9616
0719 2500 3845 5191 6566 7977 9627
0770 2575 3930 5246 6887 8115 9639
1033 2584 4079 5522 6933 8270 9677
1069 2675 4273 5782 6988 8429 9765
1214 2749 4452 5808 6989 8438 9790
1408 2922 4569 5816 7089 8564
1621 2947 4662 5856 7374 8674
1700 3060 4740 5979 7458 8677
1754 3101 4786 6028 7493 8822
1760 3365 4820 6071 7684 8963

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:18/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 826981
2nd Prize Rs.7000/- 54669
3rd Prize Rs.3500/-
12675 48011 51756 62804 66681
78782 81481 82153 85885 94293
4th Prize Rs.200/-
0236 1198 4459 4569 7350 7367 8186
8242 8331 9664
5th Prize Rs.100/-
1290 1856 4199 4527 5378 5637 5851
6610 9257 9536
6th Prize Rs.50/-
0061 1597 3003 4724 6046 7496 8785
0135 1613 3041 4752 6070 7638 8917
0457 1627 3183 4975 6131 7686 9049
0584 1700 3340 5025 6228 7738 9129
0596 1813 3395 5198 6308 7778 9141
0704 1840 3462 5201 6314 7782 9192
0747 1989 3463 5242 6368 8178 9334
0902 2210 3926 5277 6511 8269 9335
0934 2273 4053 5284 6710 8306 9562
1087 2415 4092 5457 6823 8307 9738
1100 2531 4322 5490 6846 8372
1184 2539 4418 5685 6935 8565
1359 2602 4521 5786 7166 8611
1390 2638 4538 5842 7230 8720
1400 2674 4638 6015 7401 8767

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 846810
2nd Prize Rs.7000/- 73403
3rd Prize Rs.3500/-
00188 09974 12362 13775 22188
46368 49603 72957 75245 86453
4th Prize Rs.200/-
0206 1416 1624 6234 6709 7944 7957
8759 8896 9565
5th Prize Rs.100/-
0032 2979 3556 5277 7002 7563 8487
8513 8514 8926
6th Prize Rs.50/-
0092 1029 3244 5053 6878 8607 9664
0100 1158 3298 5156 6963 8633 9689
0109 1333 3396 5184 7282 8726 9813
0139 1494 3543 5367 7344 8731 9829
0243 1601 3568 5836 7485 8823 9856
0259 1602 3925 5966 7582 8839 9910
0290 1666 4135 6146 7802 9066 9914
0296 1764 4336 6155 7833 9137 9927
0398 1821 4396 6203 7981 9176 9972
0430 2033 4513 6505 8021 9201 9986
0478 2043 4567 6580 8159 9208
0547 2747 4677 6613 8215 9336
0604 2808 4802 6692 8315 9453
0687 2851 4973 6802 8334 9527
0738 3172 4986 6854 8407 9589

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:18/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 237350
2nd Prize Rs.7000/- 61762
3rd Prize Rs.3500/-
15776 26560 37170 37548 48157
48791 59992 72733 83708 94518
4th Prize Rs.200/-
0709 1279 2749 3715 4578 4909 5143
7636 9071 9437
5th Prize Rs.100/-
0535 0678 1465 2601 3136 5107 7541
7718 8068 9483
6th Prize Rs.50/-
0127 1485 3306 4878 5993 7323 8496
0179 1521 3399 4886 6053 7520 8739
0287 1716 3750 4932 6183 7568 8916
0355 1802 3767 4989 6265 7631 9013
0436 1967 3789 5051 6360 7673 9046
0717 2180 3834 5114 6428 7767 9117
0816 2286 3878 5206 6443 7811 9300
0819 2371 3929 5271 6539 7863 9440
0898 2408 3999 5300 6566 8008 9530
0932 2472 4055 5309 6706 8111 9545
0963 2518 4139 5350 6850 8177
1007 2783 4143 5661 6883 8325
1181 2799 4323 5677 6932 8347
1205 3052 4359 5760 6999 8387
1400 3155 4493 5783 7090 8485

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 214905
2nd Prize Rs.7000/- 71996
3rd Prize Rs.3500/-
14501 25628 36167 36942 47605
58329 69679 82306 82589 93443
4th Prize Rs.200/-
1896 3101 3807 5085 5649 8144 8244
8682 9715 9831
5th Prize Rs.100/-
0537 2295 4324 4524 4897 4971 7102
7976 8182 9180
6th Prize Rs.50/-
0178 1454 2727 4325 5862 7185 9226
0179 1555 2934 4347 5912 7186 9273
0271 1575 3004 4393 6019 7254 9341
0309 1603 3058 4520 6087 7628 9377
0324 1638 3184 4531 6137 7696 9547
0399 1729 3317 4538 6166 7699 9562
0400 1744 3697 4652 6200 7965 9576
0452 1749 3788 4853 6205 8486 9765
0499 1795 3834 4857 6232 8572 9832
0535 2330 3839 4914 6518 8673 9957
0714 2422 3857 5067 6704 8829
0830 2508 4047 5083 6728 8840
0984 2551 4265 5650 6756 9023
1213 2572 4266 5672 6998 9088
1259 2608 4314 5677 7042 9148

# నిందితునికి ఉరిశిక్ష

≫ భార్యను వేధించడం మొదలుబెట్టారు. వృత్తి రిత్యా కారు డ్రైవర్ అయిన ఇమ్రాన్ పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని వేధించడం మొదలుబెట్టారు. ఈ లోగా రెండో వివాహం కూడా చేసుకున్నారు. 2019 జనవరి 6 న భార్యతో గొడవపడి ఆమెను కత్తెరతో విచక్షణారహితంగా పొడిచాడు. ఆమె అరుపులు విన్న చుట్టుపక్కల వాళ్లు వారి ఇంటి ఎదురుగా ఉన్న నసీమ్ సోదరులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోగా నిందితుడు ఇమ్రాన్ ఉల్ హక్ పరారయ్యారు. ఈ లోగా ఘటనాస్థలానికి చేరుకున్న సోదరులు రక్తపు మడుగులో ఉన్న సోదరి నసీమ్‌ను ఆస్పత్రికి తీసుకుపోగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. భవానీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఇమ్రాన్‌పై పోలీసులు 302 ఐపీసి, 498 (ఎ) సెక్షన్ల కింద హత్య, వేధింపుల సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇన్ స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు విచారణ జరిగింది. ప్రస్తుత సిఐ ఎం రవీందర్ సహకారంతో చార్జిషిట్ దాఖలు చేయడంతో పాటు, సాక్షులను ప్రవేశ పెట్టడంలో కీలకంగా వ్యవహరించారు. నాంపల్లి కోర్టులో కేసు విచారణ జరిగింది. కేసును విచారించిన న్యాయాధికారి సివిఎస్ సాయి భూపతి నిందితుడు ఇమ్రాన్ ఉల్ హక్‌కు మరణశిక్షతో పాటు 10వేలు జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఐపిసి 302 ప్రకారం 5 నెటల సాధారణ జైలు శిక్ష కూడా విధించారు. అంతేగాక 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను కూడా విధించారు. ఈ కేసును అదనపు పిపి కె శ్రీవాణి వాదించారు.

# పెట్టుబడులు మరో 1731 కోట్లు

≫ పెట్టుబడులు పెట్టింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులలో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్‌ను ట్రాన్సిట్ హబ్‌గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టుబడులు పెడుతున్న టాటా గ్రూప్‌నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టిటిఎల్ భాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని కోరుతూ టాటా గ్రూప్‌ను సిఎం రేవంత్ స్వాగతించారు. గత గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రంగా ఉందని, వీలైనంత మేరకు రాష్ట్రంలో తమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, ఐటి, పరిశ్రమల ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యుకెకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో తమ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు దేశంలో తయారీ చేయని పలు సర్జికల్ పరికరాలను ఇక్కడ తయారు చేస్తారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలకు అవసరమయ్యే రూ.231.5కోట్ల పెట్టుబడులను పెడతామని ప్రకటించింది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్‌కేర్ రంగంలో తెలంగాణ మరో ముందుడగు వేయనుంది. దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో సింగ్ ఎండి గౌరి శ్రీధర్, డైరక్టర్ అమర్ చీడిపోతు సమావేశం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో జనరల్ సర్జికల్ పరికరాలు, మైక్రో సర్జరీకి ఉపయోగించే అధునాతన పరికరాలను తయారు చేయనున్నారు. ఆర్థోపెడిక్, చర్మ, నేత్ర సంబంధిత సున్నితమైన సర్జరీలకు అవసరమయ్యే వాటిని తయారు చేస్తుంది. రెండో దశలో రోబోటిక్ వైద్య పరికరాలను తయారీ చేసేలా యూనిట్‌ను విస్తరించనున్నారు. సిగ్ కంపెనీ యూకెలో నేషనల్ హెల్త్ సర్వీస్, అక్కడి మినిస్ట్రి ఆఫ్ డిఫెన్స్ (ఆర్మీ) హాస్పిటళ్లకు, ప్రైవేటు హాస్పిటళ్లకు పరికరాలను సరఫరా చేయనుంది.

09 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, దాని గ్లోబల్ క్లయింట్‌ల కోసం సప్లయి చైన్ స్కిల్స్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించనుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 09 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ప్రస్తుతం తయారీ, రిటైల్ రంగాలలో సప్లయి చైన్ స్కిల్స్ గ్లోబల్ డిమాండ్ ఉన్న నేపథ్యం, స్కిల్స్ పెంపొందించుకోవడానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు ఉపయోగపడుతుంది. ఇందులో పరిశ్రమ, డొమైన్ పరిజ్ఞానం, ఉత్పత్తి నిర్వహణ, ఏ1 ఇతర సాంకేతిక నైపుణ్యాలతో శిక్షణ అందించబడుతుంది. స్థానికఇంజనీర్లు గ్లోబల్ కంపెనీలకు అవసరమైననైపుణ్యాలను సాధించే విధంగా ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు. 09 సొల్యూషన్స్ పరిశ్రమకు కావాల్సిన డొమైన్ తయారీ నిపుణులను అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని విద్యా సంస్థలు, ఫిజికల్ ట్రైనింగ్ కోసం అవసరమైన మౌలిక వసతులను సమకూరుస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేక సప్లయి చైన్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటుకు ముందుకు వచ్చిన 09 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలుతెలిపారు. ఈఅకాడమీ ఏర్పాటు వల్ల యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని 09 సీఈఓ చక్రి గొట్టెముక్కల ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటిఈ అండ్ సీ, ఐఅండ్‌సీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



కోల్‌కతాలో గురువారం దుప్పట్లు అందజేస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జి

## 6 నెలల్లో కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలు తిరగబడతారు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి18:** ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరతబడతారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఎన్నికల ముందు ఆదానీ దొంగ అని విమర్శించిన రేవంత్‌రెడ్డి సిఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ-అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారని... మొన్న రేవంత్ కూడా అదానీ-మోడీ ఒక్కటేనని విమర్శించారని గుర్తు చేశారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని రేవంత్‌ను కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అవకాశవాదం, దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బిజెపి ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రెడ్డి కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. రూ. 2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లలో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయని వెల్లడించారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు, ఆస్తులు సృష్టించిందన్నారు.

# ఇద్దరూ ఏకగ్రీవమే!

≫ పరిశీలన అనంతరం అభ్యర్థుల ఎంపికను అధికారికంగా ప్రకటించనున్నారు. బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం వంటి విపక్షాలు ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో నామినేషన్ ప్రక్రియకు దూరంగా వున్నాయి. శుక్రవారం నామినేషన్ల పరిశీలన చేసిన అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నిక ప్రకటన వెలువడనుంది. శాసమండలికి ఉప ఎన్నికలు జనవరి 29న జరుగుతాయని ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించినప్పటికి ఇక ఎన్నికలు జరిగే అవకాశం లేదు. శాసనమండలిలో బిఆర్ఎస్‌కు 27 ఎమ్మెల్సీల సంఖ్యాబలం ఉంది. కాంగ్రెస్‌కు రెండు ఎమ్మెల్సీల సంఖ్యాబలం వుంది. బిఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడంతో డిసెంబర్ 9న శాసనసభ సభ్యత్వంకు రాజీనామా చేశారు. దీనితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

**కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు వస్తుంది: మంత్రి ఉత్తమ్ కుమార్**

నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అదిష్ఠానం నుంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీలుగా మహేశ్‌కుమార్‌కు, బల్మూరి వెంకట్‌కు అవకాశం రావడం దీనికి ఉదాహరణగా ఆయన ఎత్తి చూపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకగ్రీవం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల తరుపున కెటిఆర్ పోరాటం చేయడం అనేది ఒక హాస్యాస్పద ప్రకటనగా ఉత్తమ్ కొట్టిపడేశారు. సర్పంచ్‌లకు ఆత్మగౌరవం లేకుండా చేసిందే బిఆర్ఎస్ పార్టీ అని ఆయన నిందించారు. గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా ఇంతకాలం వేధించింది మీరు కాదా అని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. బిల్లులు ఆపిందేమీరు, మీ కారణంగా ఎంతో మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది అని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో వుండగా చేసిన పొరపాటును గుర్తు తెచ్చుకుంటే నేటి సర్పంచ్‌ల బాధలకు కారణం ఎవరో అర్థం అవుతుందని మంత్రి ఎద్దేవా చేశారు.

అసెంబ్లీలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన అనంతరం గాంధీభవన్‌కు చేరుకున్న టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఆయన అభిమానులు శాలువలతో పూలదండలతో సన్మానించారు. నిజమాబాద్, ఇతర ప్రాంతాల నుంచి భారీగా గాంధీభవన్‌కు కాంగ్రెస్ నాయకులు కార్యాకర్తలు అభిమానులు తరలివచ్చారు. కాంగ్రెస్ రాజకీయశైలి తో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోరుకున్నవారి అనుచరగణం భగ్గుమంటున్నది. కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానం అద్దంకి దయాకర్‌కు టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకోవడంతో ఆయన అభిమానులు జీర్ణించుకోవడంలేదు. దయాకర్‌కు అన్యాయం జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా మాలమహానాడు నాయకులు ఆగ్రహంతో ఉన్నారు. మెదక్ పట్టణంలోని రాందాస్ చౌస్తాలో సెల్ టవర్ ఎక్కి దయాకర్‌కు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని మాల మహానాడు మెదక్ నాయకులు బత్తులప్రసాద్, వెంకటేశ్ తదితరులు నిరసనతెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 19-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి రా. 7.52, భరణి రా. 2.50
వ.మ. 12.30-2.06, దు.ఉ. 9.04-9.49
2) మ. 12.48-1.33
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువుల కొనుగోలు.

**వృషభం :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలనుచ చేపట్టిన సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం :** భూ వివాదాలు పరిష్కారమైన నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :** సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. వ్యాపారపరంగా బాగుంటుంది.

**కన్య :** నూతన మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగ సూచన

**తుల :** సోదరుల నుండి ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**వృశ్చికం :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు బాగుంటాయి

**ధనుస్సు :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి.

**కుంభం :** రాజకీయ. పారిశ్రామిక, కళారంగాల వారు విశేషంగా రాణిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి

**మీనం :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. శుభవార్త వింటారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మునిగిన పడవ

≫ వదోదరకు చెందిన ఒకప్రైవేటు స్కూలు టీచర్ల బృందం విద్యార్థులతోకలిసి హరణి సరస్సు వద్దకు వచ్చారు. బోటు ఎక్కి సరస్సులో విహరిస్తుండగా అది అకస్మాత్తుగా మునిగి పోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. పలువురు గల్లంతయ్యారు. మృతులసంఖ్య మరింతగాపెరిగే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ల సాయంతో సహాయక చర్యలను ముమ్మరంచేసారు. బోటులో 27 మందిప్రయాణీకులు ఉన్నట్లు తెలుస్తోంది.

## పోస్టల్ స్టాంపు

≫ నది ప్రతిబింబించేలా వీటిని డిజైన్ చేశారు. 'మంగళ్ భవన్ అమంగళ్ హారి' అనే కవిత్వాన్ని కూడా ముద్రించారు. దీంతో పాటు శ్రీరాముడిపై ప్రపంచవ్యాప్తంగా విడుదలైన స్టాంపులతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. 48 పేజీల ఈ బుక్‌లో 20కిపైగా దేశాలు విడుదల చేసిన స్టాంప్‌లను పొందుపర్చారు. అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కాంబోడియా దేశాలు సహా ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శ్రీరాముడిపై స్మారక స్టాంప్‌లను విడుదల చేశాయి. రామమందిరం ప్రారంభం నేపథ్యంలో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు.

## థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.5607 కోట్లు
### కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, జనవరి 18:** మహానది బొగ్గుక్షేత్రాలకు అనుసంధానంగా రెండు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఆమోదం తెలిపింది. ఈ 2 యూనిట్లనుంచి మొత్తంగా 2260 మెగావాట్ల విద్యుత్‌ఉత్పత్తిఅవుతుంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో గురువారం ఇందుకోసం5607 కోట్లరూపాయలు కేటాయించేందుకు ఆమోదించారు. ఆగ్నేయబొగ్గుక్షేత్రాలసంస్థ ఎస్‌ఇసిఎల్; ఎంపిపిజిసిఎల్ సంయుక్త సహకారంతో 660 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను నిరినమంచేందుకు నిర్ణయించింది.

# పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన?

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించిన కసరత్తు జరుగుతుంది. దీనికి సంబంధించి త్వరలో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా ఉత్తర్వులు వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం జనవరి 31వ తేదితో ముగియనుంది. ప్రస్తుత పరిస్థితులలో పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఎన్నికలను నిర్వహించేందుకు సమయం సరిపోదు. పార్లమెంట్ ఎన్నికలు సంబంధించి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసే పరిస్థితులు ఉన్నాయి. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలంటే ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్‌ను విడుదల చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా రిజర్వేషన్ల ప్రక్రియ, ఓటర్ల జాబితా కూడా సిద్ధం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ అంటే కనీసం నెలన్నర నుంచి రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. కానీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగిసేందుకు మరో 12 రోజుల గడువు మాత్రమే ఉంది. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రంలో ప్రత్యేకాధికారుల పాలన విధించాలా? లేదంటే సర్పంచ్ పదవి కాలం పొడగించాలన్న అన్న అంశంపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. కానీ ప్రత్యేకాధికారుల పాలన ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు మాత్రం తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేకాధికారుల పాలన వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని అంటున్నారు. అంతేకాకుండా కరోనా కారణంగా రెండు సంవత్సరాల పాలన, అభివృద్ధి జరగలేదని, తమకు ఆరు నెలల పాటు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం సర్పంచ్‌లకు అవకాశం ఇస్తుందా? లేదంటే సర్పంచ్‌లకు అవకాశం ఇస్తుందా అన్న విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ప్రత్యేకాధికారుల పాలనకు సంబంధించి అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలు జరిగే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం ఎంపిడిఓ, తహశీల్దార్, పంచాయతీ అధికారులు, వ్యవసాయాధికారులతో పాటు వివిధ శాఖలలో అర్హత ఉన్న అధికారులను ఎంపిక చేయనున్నారు. దీనికి సంబంధించి మండలాల వారీగా జాబితాలను పంచాయతీరాజ్‌శాఖ సిద్ధం చేస్తుందన్నారు. 2019లో పంచాయతీ ఎన్నికల కోసం జనవరి 1వ తేదిన ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేసింది. 12,769 గ్రామాలకు జనవరి 21, 25, 30 తేదీలలో ఈ ఎన్నికలు జరిగాయి. మూడు దశలలో ఈ ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరి 1వ తేదిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ పరిస్థితులను పరిశీలిస్తే ఎన్నికలను నిర్వహణ ప్రస్తుత పరిస్థితులలో సమయం సరిపోదు. అంతేకాకుండా ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే వెలువడాల్సి ఉంది. కానీ వెలువడలేదు. ఎన్నికల కమిషన్ దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా స్పష్టతనివ్వలేదు. మరోవైపు పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇప్పటికే కాలేదు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన స్పష్టతలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరు నెలల పాటు ప్రత్యేకాధికారుల పాలన విధించి తరువాత ఎన్నికలు జరిపించాలన్న ఆలోచనలతో ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఈనెలఖరుగా విడుదల చేయనున్నారు.

**త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్న ప్రభుత్వం**
**సర్పంచ్‌ల పదవీకాలం పొడిగింపునకు సర్కారు నో!**



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఇ.శ్రీధర్ తదితరులు

### కాంగ్రెస్ తలచుకుంటే రెండు గంటల్లో

## బిఆర్‌ఎస్ ముక్కలు ముక్కలు

### తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాకముందే బిఆర్‌ఎస్ పార్టీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని, తాము తలచుకుంటే రెండు గంటల్లో బిఆర్‌ఎస్ పార్టీని ముక్కలు ముక్కలు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. గురువారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327(ఐఎన్‌టియుసి అనుబంధం) రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభ జరిగింది.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఐఎన్‌టిసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, యూనియన్ సెక్రటరీ జనరల్ ఇ.శ్రీధర్‌తో కలిసి మంత్రి కోమటిరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. ఒకరేమో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్నెల్లు మాత్రమే ఉంటుందని, మరోకరు కేవలం సంవత్సరం అని, బిజెపి నేత మాత్రం ఒక అడుగుముందుకేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కెసిఆర్‌తో టచ్‌లో ఉన్నారని పనికిమాలిన మాటలను మాట్లాడుతున్నారని విమర్శించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కొంత మంది తమ పార్టీలో చేరుతామని తమవద్దకు వచ్చారని, కాని తమకు సరిపడ మెజారిటీ ఉందని, అవసరమైతే బిఆర్‌ఎస్ పార్టీనే పద్నాలుగు ముక్కలు' చేస్తానని హెచ్చరించారు. మా పార్టీ బలం పెంచుకుంటాం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం పనిచేస్తాం', తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ, ఆమె ఆశయాలు అనుగుణంగా పనిచేస్తాం,' అని అన్నారు. 'మా కారు షెడ్డుకు పోలేదు, సర్వీసింగ్‌కు పోయింది' అని ఇటీవల మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కోమటిరెడ్డి తన 'దైనశైలిలో ప్రతిస్పందించారు. కెటిఆర్ మతి భ్రమించిందని, కారును ఎప్పుడో ముక్కలు ముక్కలుగా చేసి కిలోల లెక్కన స్క్రాప్ కింద అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు.

పది సంవత్స రాల కాలంలో తెలంగాణ ప్రజల బతుకమ్మ చీరలకే పరిమితమైందే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని, కేవలం కెసిఆర్, కెటిఆర్, కవిత, అల్లుడు సంతోష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు బాగుపడ్డారని, వీరంతా రూ.5లక్షల కోట్లు దోచుకుని, రాష్ట్రాన్ని రూ.6లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు.

విద్యుత్తు శాఖను రూ.80వేలకోట్ల అప్పులపాలు చేసిన ఘనత పనికిమాలిన దద్దమ్మ కెసిఆర్‌కే దక్కిందని తీవ్రస్థాయిలో విమర్శించారు.

## ఎంపి అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు విచారించనుంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ జూన్ 9 న ఆయన కూతురు వైఎస్ సునీతారెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం జూన్ 19 న అవినాష్‌రెడ్డికి నోటిసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై గత సంవత్సరం జూలై 18 న, సెప్టెంబర్ 11 న విచారణ జరిగింది. గురువారం ఈ పిటిషన్ విచారణకు వస్తుందని సునీతా తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా కోర్టుకు హాజరయ్యారు. కానీ కేసు విచారణకు రాకపోవడంతో జస్టిస్ ఖన్నా ధర్మాసనం దృష్టికి లూథ్రా తెచ్చారు. పిటిషన్‌ను ఫిబ్రవరిలో విచారిస్తామని ధర్మాసనం తెలియజేసినట్లు సునీత న్యాయవాది తెలిపారు. ఇదిలా ఉండగా, నిరుడు మే 31 న అవినాష్‌రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## మళ్లీ ప్రారంభమైన 'రైతు బంధు' నిధుల విడుదల

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రైతులకు యాసంగి సాగు పెట్టుబడి నిమిత్తం రైతు బంధు నిధుల విడుదల తిరిగి ప్రారంభమైంది. గురువారం మధ్యాహ్నం నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవుతున్నాయి. అయితే రెండు ఎకరాల విస్తీర్ణం కలిగిన రైతులకు మాత్రమే జమ చేస్తున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం అమలు చేసిన విధంగానే అంతే మొత్తంలో విడుదల చేస్తున్నారు. మొత్తంగా ఈ నెలాఖరుకు రాష్ట్రంలోని రైతులందరికీ పెట్టుబడి సాయాన్ని అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా రైతు బంధు తదితర పథకాల అమలు కోసం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితమే 2 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. దీంతో రైతు బంధు నిధులు జమ మళ్లీ ప్రారంభం చేసింది. మరోపక్క యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు పథకానికి 7,625 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం కాగా, ఇప్పటి వరకూ ఎకరం విస్తీర్ణం లోపు కలిగిన 21 లక్షల మంది రైతులకు 1,050 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. అయితే పెండింగ్ పడిన ఈ నేపథ్యంలో ఒక ఎకరం నుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం సొమ్ములను ఇటీవలే జమ చేయడం జరిగింది. తదుపరి నిధుల సమస్య కారణంగా రైతులకు నిధులు విడుదల కాలేదు.

## దేశం ప్రమాదంలో ఉంది.. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి

### పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

తెలంగాణ పార్లమెంట్ నియోజక వర్గాల క్రిస్టియన్ బిషప్స్, ఫాదర్స్ నాయకులతో ఆమె సమావేశం

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** దేశం ప్రమాదంలో ఉంది సెక్యూలర్ పార్టీల పాలన ఎంతో అవసరం అయోధ్య రామమందిరం పొలిటికల్ ఎజెండాలకు దూరంగా వుండే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీదీపాదాస్ మున్షీ అన్నారు. గురువారం సికిందరాబాద్ భువనటవర్స్ మినర్వ హోటల్‌లో క్రిస్టియన్ మైనార్టీ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె హాజరైనారు. కాంగ్రెస్ రామమందిరంతోపాటు చర్చి, మసీదులకు కూడా వెళ్ళుతుందని అందరిని సమానంగా గౌరవిస్తుందని ఆమె తెలిపారు. ఇప్పటికే ప్రజలు అయోధ్యలో రామమందిరంకు వెళ్ళుతున్నారని వారు పిలిచిన రోజునే మనం వెళ్ళడమేంటని మనకు వీలైన రోజున మనం వెళ్ళుతామని ఆమె తెలిపారు.



నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద పార్టీలకు రాజకీయ అస్థిత్వం లేకుండా ప్రజలు చైతన్యంతో తిరస్కరించాలని ఆమె కోరారు.

## గోదావరిఖనిలో తెల్లకల్లు కల్లోలం

### ఇద్దరు యువకులు బలి.. ఒకటో నం. డిపో సీజ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రాంతంలోని తెల్ల కల్లు డిపోలపై మరోసారి తీవ్ర అభియోగం పడింది. కల్తీ కల్లు తాగిన ఇద్దరు మృతి చెందారు. బుధవారం రాత్రి స్థానిక అడ్డగుంటపల్లిలో ఈ సంఘటన జరిగింది. ఈ ఘటనలో మామిడి రాజేష్, నవీన్ అనే ఇద్దరు కూలి పని చేసుకొని జీవించే వారు రాత్రి మృతి చెందారు. మృతులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరీక్షలు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ నాయకులు మద్దెల దినేష్, కె.కనక రాజులు ఘటనను ఖండిస్తూ కల్తీ కల్లు తాగి మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు ఇరవై లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కల్తీ కల్లు అమ్మకాలు విచ్చలవిడిగా గోదావరిఖనిలోని స్థానిక అడ్డగుంటపల్లి ఒకటో నెంబర్ కల్లు డిపోలో కల్తీ కల్లు తాగి ఇద్దరు యువకుల మృతి చెందారని వారు అన్నారు. అలాగే కల్తీ కల్లు తాగి ఇద్దరి చావుకు కారణమైన ఒకటో నెంబర్ కల్లు డిపో సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ, ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు కల్తీ కల్లు విక్రయించిన దుకాణంలో నమూనాలు సేకరించాలన్నారు. కల్తీ కల్లును అరికట్టడానికి తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టిఎస్ న్యాబ్) రంగంలోకి దిగాలని అన్నారు. కల్లు డిపో సొసైటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## 13రోజుల్లోగా కస్టమ్ మిల్లింగ్ బియ్యం సేకరించాలి

### 31 తరువాత డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు

### ప్రతి గింజ ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సిందే

### డిఫాల్టర్ నుంచి 25శాతం అపరాధ రుసుము వసూలు

### అదనపు కలెక్టర్ల సమావేశంలో పౌర సరఫరాల కమిషనర్ చౌహాన్

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:**గత ఖరీఫ్ సీజన్ సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ బియ్యంను ఈనెల 31లోగా మిల్లర్లు నుంచి పూర్తిగా సేకరించాలని జిల్లాల్లో అదనపు కలెక్టర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని వెంటవెంటనే మిల్లర్లపై ఒత్తిడి పెంచాలని పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఆదేశించారు. హైదరాబాద్ ఎంసిఆర్‌హెచ్ ఆర్‌డిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ల, డిఎస్‌వోలు, డిఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ కస్టమ్ మిల్లింగ్, పిడిఎస్ బియ్యం నాణ్యత, పాతగన్నీ సంచుల సేకరణ, వినియోగం డిఫాల్ట్ మిల్లర్లపై విధించే అపరాధరుసుము వంటి అంశాలపై చర్చజరిపారు. ఎఫ్‌సిఐకి బియ్యం గడువు లోగా ఇవ్వాలని అలా చేయకుండా ఆలస్యం చేసి సివిల్‌సప్లయ్‌కు ఇస్తామంటే కుదరదని ఆయన ఖరాఖండిగా తెలిపారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డంపింగ్ యార్డుకాదని ఆయన తెలిపారు. సివిల్ సప్లయ్ సంస్థ వద్ద అవసరమైన బియ్యం నిలువలు వున్నాయని ప్రతి బియ్యపు గింజ ఎఫ్‌సిఐకి మాత్రమే ఇవ్వాలని ఆయన కోరారు. పాత పద్దతులు ఇక చెల్లవు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లు ఎఫ్‌సిఐకి బియ్యం పెట్టక మావద్దకు వస్తే మీ పై 25శాతం పెనాల్టీ వేస్తామని ఆయన హెచ్చరించారు. బియ్యం సేకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కఠినంగా ఉన్నారని సిఎం ఆర్ డెలివరీ వేగం పెంచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యంకు అనుగుణంగా మిల్లింగ్ జరగడంలేదని రోజుకు రెండు షిఫ్టులో లక్షా 42వేల మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లింగ్ చేసే సామర్థ్యం ఉన్నా ఒక్క రోజుకూడా అలా జరగడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశరు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం కూడా నాణ్యతతో వుండాలని సకాలంలో ఫెస్ట్ మేనేజ్‌మెంట్ వంటివి చేస్తే బియ్యం పురుగుబట్టి తుట్టెలు కట్టవని అయితే నిర్వహణ లోపంతో వాటి నాణ్యత దెబ్బతింటున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కోసం సేకరించే బియ్యంలో నాణ్యత విషయంలో రాజీపడొద్దని అన్నారు. రేషన్ కోసం సేకరణ చేసే బియ్యంలో 35శాతం వరకు వినియోగించడానికి వీలుపడని బియ్యం ను సేకరణ చేస్తున్నారని ఇకపై అలా చేయకూడదని అన్నారు. గన్నీ బ్యాగ్‌ల సేకరణ విషయంలో కొంత మంది అధికారులు ఉదాసీనంగా వుంటున్నారని ఆయన అన్నారు. గన్నీ బ్యాగ్‌లు దుర్వినియోగం కాకుండా గరిష్ట ప్రయోజనం వచ్చేలా పలుసార్లు వాడకం చేసేలా జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్‌ను విచారించిన ఇడి

### విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య రూ.100 కోట్ల లావాదేవీలు

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** విశాఖ ఇండస్ట్రీస్ ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీస్ లావాదేవిల వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారించారు. రూ.8 కోట్ల బ్యాంకు లావాదేవిలపై గతంలో తెలంగాణలో పోలీసు కేసులు నమోదు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశాఖ ఇండస్ట్రీస్,ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య రూ.100 కోట్లు లావాదేవిలు జరిగినట్లు తేలింది. ఈ వ్యవహారానికి సంబంధించిన మనీలాండరింగ్ చట్టం కింద ఇడి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతోంది. ఈ విషయమై వివేక్ ప్రశ్నించింది. గత ఏడాది నవంబర్ నెలలో విశాఖ సంస్థల్లో ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. ఎం ఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి కోట్లాది రూపాయలకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఎసిబికి పట్టుబడిన ముగ్గురు కానిస్టేబుళ్లు

### నలుగురు అనుచరులు



ఎసిబి అదుపులో ఉన్న పోలీసులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 18, ప్రభాతవార్త:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు పోలీసులు ఏసీబీకి పట్టుబడ్డారు. ఓ కేసుకు సంబంధించి బెయిల్ విషయంలో ముగ్గురు పోలీసులు చేతివాటాన్ని ప్రదర్శించే ప్రయత్నంలో ఏసీబీకి చిక్కారు. ఈ సంఘటన సాక్షాత్తు చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ కమిషనరేట్‌కు చెందిన ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ బి.మల్లేశం, ఎం.నరేందర్ (కోర్టు కానిస్టేబుల్), హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్‌బాబు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. శ్రీను అనే వ్యక్తిపై పోలీస్‌స్టేషన్లో క్రిమినల్ దుర్వినియోగం కేసు నమోదు అయ్యింది. గతంలో ఫిర్యాదుదారుడు శ్రీను నుంచి ముగ్గురు కలిసి రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిగా ఉన్న అంగె వెంకటరమణ తనపై నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అమలు చేయబోమని, వాటిని రీకాల్ చేసేలా చేస్తానని అతనికి చెప్పారు. ఫిర్యాదుదారు నుండి లంచం మొత్తాన్ని సేకరించేందుకు పైన పేర్కొనబడిన ముగ్గురు పోలీసులతోపాటు మరో నలుగురు ప్రైవేట్ వ్యక్తులు సోమ శేఖర్, రామకృష్ణ, కుమార్ అచ్యుతున అలియాస్ చైతన్య, రాఘువేంద్రగుప్తా గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదీన ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలోని ఒక పార్కులో నిర్బంధించి రూ.5లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అతను డిమాండ్ చేసిన లంచం మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే అతనిపై వారెంట్లను అమలు చేస్తామని బెదిరించారు. తప్పనిసరి పరిస్థితిలో ఫిర్యాదుదారుడు రూ.3 లక్షల మొత్తాన్ని అతని తండ్రి బ్యాంక్ ఖాతా నుండి నగదును పంపించారు. మిగిలిన రూ.2 లక్షలు కూడా ఇవ్వాలని అనేక సార్లు ఒత్తిడి తీసుకురావడంతో పాటు తరచూ వేధించడంతో ఫిర్యాదుదారు ఏసీబీని ఆశ్రయించారు. ప్రిలిమినరీ వెరిఫికేషన్ అనంతరం ఏసీబీ సిటీ రేంజ్‌లో కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు విచారణ చేపట్టగా గురువారం చైతన్యపురి పోలీస్‌స్టేషన్కు చెందిన ముగ్గురు పోలీసు సిబ్బంది, నలుగురు పోలీసు సిబ్బంది సహచరులను పట్టుకుని చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. కేసు విచారణలో ఉందని, న్యాయపరమైన ప్రక్రియను అనుసరించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

### మరమ్మతుల వల్లనే హైదరాబాద్‌లో విద్యుత్ కోతలు

### తాగునీటికి ఇబ్బంది లేదు: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందడుగు వేసింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నందున ఆటో డ్రైవర్లు గురువారం తెలంగాణ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సమావేశమయ్యారు. రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్‌తో పాటు ఆటో డ్రైవర్ల జెఎసి నేతలు పాల్గొన్నారు,. ఈ సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామనీ, దీని ద్వారా ఆటో డ్రైవర్లు కొంత ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు బీఆర్‌ఎస్ ట్రాప్‌లో పడవద్దనీ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రవాణా శాఖ అధికారుల నుంచి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో గత ఏడాది 22 వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయనీ, వీటిలో 3 వేల మంది మరణించారని తెలిపారు. రోడ్డు సేఫ్టీ విషయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇప్పటికే తమ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లపై 80 శాతం రాయితీ ఇచ్చిందని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఉన్న విధంగా ఆటో వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే విషయంపై చర్చిస్తామన్నారు. అయితే, ఆటో చార్జీలు పెంచడానికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని స్పష్టం చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు అనేది కాంగ్రెస్ ప్రభుత్వ విధానమనీ, కానీ, ఆటో కార్మికులకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదన్నారు. ఆటో యూనియన్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో మోటారు కార్మికులకు ఈఎస్‌ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలని కోరారు. కాగా, హైదరాబాద్‌లో కరంటు కోతలపై మంత్రి పొన్నం విద్యుత్ అధికారులతో మాట్లాడారు. వేసవిలో అధిక డిమాండ్ నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందీన, వినియోగదారుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అతి తక్కువ వ్యవధిలో కేవలం 15 నిమిషాల నుంచి 2 గంటల లోపుగా నిర్వహణ పనులు పూర్తి చేసేలా క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారని మంత్రి పొన్నం వివరించారు. అలాగే, హైదరాబాద్‌లో తాగునీటికి కటకట అంటూ వస్తున్న వార్తలపై హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం స్పందించారు. అత్యవసర పంపింగ్ ఏర్పాట్ల కోసం 2017 సంవత్సరంలో చేసిన ఏర్పాట్ల మాదిరిగానే ప్రస్తుత నీటి పంపింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. జీహెచ్ ఎంసి ప్రాంతాలకు నిరంతరంగా నీటిసరఫరా అందించబడుతుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

### రాజకీయ ఉద్దేశం లేదు.. మర్యాదపూర్వక భేటీనే

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జనవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర రావాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం మైలార్‌దేవ్‌పల్లిలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను కలిశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంటిలో గౌడ సంక్షేమం కోసం చేపట్టి వలసిన సంక్షేమ కార్యక్రమాలు గురించి మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్‌లు సమావేశమయ్యారు. జనవరి నెల 23వ తేదీన మైలార్‌దేవ్‌పల్లి దుర్గా కన్వెన్షన్‌లో గౌడ్ సంక్షేమ సంఘం సమావేశం జరగనున్నది.ఈ నేపథ్యంలోనే మంత్రి ప్రభాకర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,గౌడ సంఘాల ప్రతినిధులలో చర్చించినట్లు సమాచారం. కాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన విష యంలో ఎటువంటి రాజకీయ ఉద్దేశాలు లేవని,మర్యాదపూర్వకంగా బేటి అయినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్,మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు హరి చరణ్ గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్‌తోపాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.కాగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్ లతో భేటీ అవ్వటం చర్చనీయంశంగా మారింది.వీరంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావటం విశేషం.



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## సోనియాగాంధీ పోటీ చేస్తే అదృష్టంగా భావిస్తా

### నిరాకరించిన పక్షంలో నేనే బరిలో ఉంటా

### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 18:** ఖమ్మం పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పోటీచేస్తే అదృష్టంగా భావిస్తామని కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుకా చౌదరి సంచటన వాఖ్యలు చేశారు. గురువారం ఖమ్మంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ స్థానం నుంచి ఎంతోమంది పోటీ చేయాలని ఆశలు పెట్టుకున్నప్పటికీ సోనియాగాంధీ పోటీ చేస్తానంటే కాదనే హక్కు ఎవరికీ లేదన్నారు. తెలంగాణ పిసిసి కమిటీ ఇటీవల చేసిన తీర్మానం ప్రకారం సోనియాగాంధీని ఖమ్మంలో పోటీ చేయడానికి అధిష్టానం దృష్టిలో ఉన్నప్పటికీ ఆమె నిర్ణయాన్ని ప్రకటించాల్సి వుందన్నారు.సోనియాగాంధీ నిర్ణయాన్ని బట్టి పోటీచేయాలని పలువురు తర్జనబర్జన పడుతున్నారని అప్పటివరకు ఎవరు అభ్యర్థిఅనేది అధిష్టానం పరిశీలనలో వుంటుదన్నారు. రకరకాలుగా జరుగుతున్న ప్రచారం, పుకార్లు నమ్మవద్దని కాంగ్రెస్ శ్రేణులు అధైర్యపడవద్దన్నారు. ఒకవేళ నిరాకరించిన పక్షంలో నేనే బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ఖమ్మం సీటు అడిగే హక్కు తనకు ఉందని ఈ జిల్లా ఆడబిడ్డ గా పాలేరు నుంచి పర్ణశాల వరకు అన్నీ రంగాల్లో చేసిన అభివృద్ధిని ఆమె గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఖమ్మం స్థానం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు మాదిరిగానే అంతా కలిసికట్టుగా పనిచేసి విజయావకాశాలు సాధిస్తామన్నారు. ఈ నెల 22వ తేదీ తరువాత 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం వుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు తూచ తప్పకుండా అమలు పరుస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పెరిగిందన్నారు.

# గజ్వేల్ ప్రజలకు అండగా నేనుంటా

## నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పిన కాంగ్రెస్

## రైతుల రుణమాఫీ, రైతుబంధు ఎక్కడ?

## కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ మాజీ మంత్రి హరీశ్‌రావు

**గజ్వేల్, జనవరి 18, ప్రభాతవార్త:** రెండు జాతీయ పార్టీల కుట్రలను కట్టడిచేసి గజ్వేల్‌లో కెసిఆర్‌కు అద్భుత విజయాన్ని అందించినందుకు గజ్వేల్ ప్రజలకు రుణపడి ఉంటామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు.



గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే సెంటిమెంట్ కిందమీద అయ్యిందని, కెసిఆర్‌ను గజ్వేల్‌లో 45వేల ఓట్ల మెజార్టీతో గెలిస్తే ఇతరులకు 15వేల ఓట్లు పడ్డాయని, నాలుగు ఈవిఎంలు పెట్టడంతో వృద్ధులు, వికలాంగులు, చదువుకోనివారు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలియకపోవడంతో సుమారు 15వేల ఓట్లు ఇతరులకు పడ్డాయన్నారు. రోడ్డు రోలర్ గుర్తు తొలగించాలని ఢిల్లీకి పోయినా లాభం లేదని, గజ్వేల్‌లో రోడ్డు రోలర్ గుర్తుకు 2వేల ఓట్లు పడ్డాయన్నారు. ఏదిఏమైనా గజ్వేల్‌లో మాజీ సిఎం కెసిఆర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని, అలాగే రైతుబంధు, వడ్ల కొనుగోలుపై రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఏ ఒక్కటి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పినా మళ్ళీ బిల్లులు వసూలు చేస్తున్నారని, తన మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామని పేర్కొనగా మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని చేతులెత్తేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని రోజులలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురిచేయడం మంచిపద్దతి కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే ప్రజల సంక్షేమం కోసం పని చేయాలి తప్ప పగలు, ప్రతికారాలు పెట్టుకోవద్దని హితవు పలికారు. గత 10 సంవత్సరాలలో సిఎం కెసిఆర్ పాలనలో ఏ ఒక్కరిపై అక్రమ కేసులు బనాయించలేదని, ప్రజల సంక్షేమం కోసమే ఆలోచించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ కాదా అన్నారు. కొన్ని చోట్ల మాత్రం మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాసాలు, ఎంపిపిలను కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని బెదిరింపులు లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం శాశ్వతం కాదన్నారు. గతంలో మాజీ ఐటి మంత్రి కెటిఆర్ దావుసు పోయి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తే దండగ అని చెప్పిన రేవంత్‌రెడ్డి దావుసు పర్యటన ఎందుకు పెట్టుకున్నారో చెప్పాలన్నారు. దేశం మోడి చాటున ఆదానీ చేతిలో ఉందని రాహుల్‌గాంధీ మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదానీని కౌగిలించుకుంటున్నాడని ఇందులో ఏది నిజం అన్నారు. ప్రగతి భవన్‌లో 250 బెడ్రూంలు ఉన్నాయని అసత్య ప్రచారం చేశారని, అసెంబ్లీ సమావేశంలో నేను స్వయంగా ఉప ముఖ్యమంత్రి బట్టిని అడిగితే ముఖం చాటేసుకున్నారన్నారు. ప్రస్తుతం బట్టి ఉంటున్న ప్రజా భవనంలో ఎన్ని రూములు ఉన్నాయో బాహాటంగా చెప్పాలన్నారు.

### నేను ఉంటా అధైర్యపడకండి

బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడవద్దని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో మాజీ మంత్రి హరీష్‌రావు కార్యకర్తలకు భరోసా కల్పించారు. బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టడం సరైందికాదని, బిఆర్‌ఎస్ పార్టీలో ఉద్యమకారులకు కేసులు కొత్తేమీకాదని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్లలో ఉద్యమ సమయంలో తనపై కేసులు నమోదు అయ్యాయని, జైలుకు సైతం వెళ్ళివచ్చానని, బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.

### మల్లన్న, కొండపోచమ్మ సాగర్‌ల నుండి నీటిని విడుదల చేయాలి

మల్లన్నసాగర్ ప్రాజెక్టు, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నుండి రైతులకు అవసరమగు నీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు కోరారు. రైతులకు పంటలు పండించుకోవడానికి సకాలంలో నీరు అందిస్తే పంటల సాగుకు వీలుగా ఉంటుందని, జిల్లాలో కూడవెల్లి వాగుతో పాటు ఇతర చెక్‌డ్యాంలను నీటితో నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అనిల్‌కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసిలు పంగ మల్లేశం, సుధాకర్‌రెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవి రవీందర్, నూనె కుమార్‌యాదవ్, ఎంపిపిలు అమరావతి, బాలేష్, బెండె మధు, రమేష్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏవియేషన్ హబ్‌గా తెలంగాణ

## 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

## హైదరాబాద్ నుంచి యుఎస్‌కు నేరుగా విమానాలు నడపాలని కేంద్రమంత్రికి వినతి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణాను ఏవియేషన్ హబ్ గా మార్చుతామని, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బేగంపేట విమానాశ్రయంలో గురువారం వింగ్స్ ఇండియా 2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖా మంత్రి జ్యోతిరాదిత్యాతో కల్సి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి హైదరాబాద్ నుంచి యూఎస్‌కు నేరుగా విమానాలు నడపాలని కేంద్ర మంత్రి ఆదిత్యాసింధియాను కోరారు. అనంతరం కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అతిపెద్ద సివిల్ ఏవియేషన్ ఎయిర్ షో వింగ్స్ ఇండియా 2024, మరియూ గ్లోబల్ ఏవియేషన్ సమ్మిట్ 2024ని నిర్వహించే అవకాశాన్ని హైదరాబాద్‌కు అందించినందుకు పౌరవిమానయాన మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, ఫిక్కీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని ఏవియేషన్ మరియూ ఏరోస్పేస్ రంగానికి అనువైన వాతావరణం ఉన్నటు వంటి తెలంగాణా రాష్ట్రాన్ని హైదరాబాద్‌ను ఏవియేషన్ పరిశ్రమకు ప్రదర్శించడానికి ఈ రెండు ఈ వెంట్లు గొప్ప అవకాశమని అన్నారు. భారత దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణా అని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు సులభతర వ్యాపార నిర్వహణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. క్వాలిటీ లైఫ్ కు అనువైన నగరాలకు ర్యాంకింగ్స్ ఇచ్చే మెర్సర్ సంస్థ నివేదిక హైదరాబాద్ నగరాన్ని భారతదేశంలో అత్యంత నివసించదగిన నగరంగా పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఏవియేషన్ మరియూ ఏరోస్పేస్ అనేది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాధాన్య రంగం అన్నారు. 2018, 2020, 2022 సంవత్సరంలో నిర్వహించిన వింగ్స్ ఇండియా ఈ వెంట్స్‌లో ఏవియేషన్ రంగంలో అత్యంత ప్రగతిశీల దృక్పథం కలిగిన రాష్ట్రంగా ఉత్తమ రాష్ట్ర అవార్డు గెల్చుకుందన్నారు. ఏటీఎఫ్ (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్) పై వ్యాట్ ని 16శాతం నుంచి ఒక్క శాతానికి తగ్గించిన మొదటి రాష్ట్రం తెలంగాణా అన్నారు. హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నిలకడగా అత్యుత్తమ విమానాశ్రయంగా అవార్డును అందుకుంటుంది. రాష్ట్రంలో మూడు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు, మూడు బ్రౌన్ ఫీల్డు విమానాశ్రయాల పునరుద్దంణపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు



తెలియజేసారు. భద్రాద్రి కొత్త గూడెం. నిజామాబాద్ జిల్లా జకరాన్‌పల్లి, మహబూబ్ నగర్ జిల్లా అడక్కల్ మండలం గుడిబండ గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని యోచిస్తు న్నామన్నారు. అలాగే వరంగల్ అర్బన్ జిల్లా మమూనూర్ గ్రామం, పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలో బ్రౌన్ ఫీల్డు విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో వరంగల్ (మమూనూర్) విమానాశ్రయం, ఆదిలాబాద్ విమానాశ్రయం పనులను ప్రారంభించామని ఈ ఆరు విమానాశ్రయాల సాంకేతిక సాధ్యాసాధ్యాలపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అధునాతన వైద్యసౌకర్యాలు కలిగి వైద్యసేవల కోసం అత్యధికులు కోరుకునే నగరం హైదరాబాద్ అని, దాదాపు 50శాతం ఎయిర్ అంబులెన్స్ సేవలు హైదరాబాద్ కి నగరంలోని అత్యంత అధునాతన ఆసుపత్రులకు రోగులను తరలించే సేవలు అందిస్తున్నాయన్నారు. ఎఫ్‌టీఓ (ఫ్లై యింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్, డ్రోన్ల సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకుంటున్నామని మంత్రి అన్నారు.

# హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూప్ డిజిటల్ సెంటర్ ఏర్పాటు

## 1000 మందికి ఉపాధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** హైదరాబాద్ కేంద్రంగా సిస్ట్రా డిజిటల్ సెంటర్ ఏర్పాటుకు సిస్ట్రా గ్రూప్ సంసిద్దతను వ్యక్తం చేసింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో సిస్ట్రా గ్రూప్ సీఈఓ పియర్ వెర్జాట్‌తో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. తెలంగాణలో డిజిటల్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిస్ట్రా కంపెనీ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం(ఎంఓయు) కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తోందని, విస్తృత డిజిటలైజేషన్‌కు సిస్ట్రా డిజిటల్ సెంటర్(ఎస్‌డిసి) ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు. డిజైన్ ప్రొడక్షన్ ఆప్టిమైజేషన్, సమర్థవంతమైన ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సేవల కోసం డిజిటల్ సాధనాలను ఎస్‌డిసి అభివృద్ధి చేస్తుంది. దీని ద్వారా 1000 మందికి పైగా యువతకు ఉపాధి లభిస్తుంది.

# నిబంధనలకు విరుద్ధంగా ఫెంటానేల్ ఇంజక్షన్లు విక్రయిస్తున్న వైద్యుడి భార్య అరెస్ట్

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జనవరి 18, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా ఫెంటానేల్ ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఓ వైద్యుడి భార్యను యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ మౌనిక కథనం ప్రకారం... మెహిదీపట్నంలోని ఆసిఫ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ముస్తాఫా (38) వృత్తి రీత్యా మత్తు మందు ఇచ్చే వైద్యుడు. ఫెంటానేల్ ఇంజక్షన్లు ప్రిస్క్రిప్షన్ లేకుండనే అవసరం ఉన్న వారికి ఫోర్టర్ యాప్ ద్వారా ముస్తాఫా పార్సిల్ ద్వారా ఇంటికి పంపిస్తున్నారు. డాక్టర్ ముస్తాఫా కువైట్‌లో ఉన్నప్పటికి అతని భార్య నజీర్ ఖాన్ ద్వారా ఫెంటానేల్ ఇంజక్షన్లను నిబంధనలకు విక్రయిస్తున్నారు. రాజేంద్రనగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఫెంటానేల్ ఇంజక్షన్ కోసం డాక్టర్ ముస్తాఫాను సంప్రదించాడు. ఫోర్టర్ యాఫ్‌లో ఆర్డర్ ఇచ్చిన రాజేంద్రనగర్‌లోని ఓ వ్యక్తి ఇంటికి గురువారం ఇంజక్షన్ పార్శిల్ ద్వారా వచ్చింది. సమాచారం అందుకున్న యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు అతడిని అదుపులోకీ అదుపులోకీ తీసుకుని విచారించగా డాక్టర్ ముస్తాఫా భార్య నజీర్ ఖాన్ వద్ద కొనుగోలు చేసినట్లు తేలింది.

# 28న రాష్టానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** రాష్ట్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి కేంద్ర అధినాయకత్వం పావులు కదుపుతోంది. స్వయంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రంగంలోకి దిగారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కైవసమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా రాష్ట్ర పర్యటన ఖరారైంది. ఈనెల 28న రాష్ట్రానికి రానున్నారు. కరీంనగర్, మహబూబ్ నగర్, సికింద్రాబాద్ క్లస్టర్ సమావే శాలలో పాల్గొననున్నారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, సికింద్రా బాద్ క్లస్టర్ సమావేశాలను విజయ వంతం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మండలాధ్యక్షుల స్థాయి నుంచి నేతల వరకు క్లస్టర్ సమావేశాలకు రావాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చింది. 17 పార్లమెంట్ స్థానాలను ఐదు క్లస్టర్లుగా బిజెపి విభజించింది. మూడు క్లస్టర్ సమావేశాలకు అమిత్‌షా హాజరవుతుండగా మిగతా రెండు క్లస్టర్ సమావేశాలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో జేపీ నడ్డా రాష్ట్రానికి వస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# నాణ్యమైన మందులను కొనుగోలు చేయాలి

## వైద్య కళాశాలల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నాణ్యతతో కూడిన మందులను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశిం చారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ) ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనితీరుపై మంత్రి గురువారం సచివా లయంలో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో టీఎస్‌ఎం ఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరక్టర్ ఆర్‌వి కర్ణన్, ఈడీ కౌటిల్య, సీఈ రాజేంద్ర కుమార్ తోపాటు కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. టీఎస్‌ఎంఎస్ ఐడీసీ ద్వారా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణ పనులు, నర్సింగ్ కాలేజీల నిర్మాణం, కళాశాలల సామర్థ్యం పెందపుదల, మౌలిక సదుపాయాల కల్పన, అధునాతన ఎక్విప్‌మెంట్‌ల కొనుగోలుతోపాటు మందులు, డ్రగ్స్, ఎంసీహెచ్ కిట్స్, న్యూట్రిషన్ కిట్లను నాణ్యతతో కూడిన వాటిని కొను గోలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నాణ్యమైన మందులను న్యూట్రిషనన కిట్లను అర్హులైన వారికి సరైన సమయంలో సరఫరా చేయాలని మంత్రి రాజనర్సింహా అదికారులను ఆదేశించారు.

# భక్తులతో పులకరించిన మేడారం

## గద్దెలతో పాటుగా జాతర పరిసరాల్లో విడిది చేసిన భక్తులు

## భక్తుల వాహనాలతో కిటకిటలాడిన రోడ్లు

**మేడారం, ప్రభాతవార్త :** భక్తులతో మేడారం అంతా పులకరించి పోయింది. పొరుగు రాష్ట్రాల నుండి వేలాది వాహనాలు మేడారం చేరుకుంటున్నాయి. బుధ, గురు, రెండు రోజుల పాటు భక్తులు జనసంద్రంగా మారింది. గతంలో కూడా జాతరకు నెల ముందుగానే భక్తుల ఇంత విపరీతంగా రాలేదంటున్నారు. ఈ సారి జాతరకు ముందస్తుగా భక్తులు రావడం, ముందస్తుగా మొక్కులు సమర్పిస్తున్నారు. రెండు రోజుల పాటుగా తరలి వచ్చిన భక్తులు అడవిలో వాహనాలు నిలుపుకుని చెట్లకిందనే వంటవార్పులు చేస్తున్నారు. యేటపోతులను గద్దెల పైకి తీసుకువచ్చి మొక్కులు సమర్పిస్తున్నారు.



### జంపన్నవాగులో భక్తుల కోసం ఏర్పాట్లు

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు జంపన్నవాగు చేరుకుంటున్నారు. భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాలను ఏర్పాటు చేసి నీళ్లను వదిలారు. వాగుకు ఇరువైపులా మెట్లపై నల్లాలను బిగించారు. చల్లని పరిశుభ్రమైన నీళ్ళతో పుణ్యస్నానాలు పులకరించి పోయింది. నెల రోజుల ముందుగానే మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఏర్పాట్ల కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఏర్పాట్లను తొందరగా చేసేందుకు తగినంతమంది కూలీలు మెకానిక్‌లను పిలిపించారు. భక్తులకు తొందరగా అందించడం అనేది ఇబ్బందితో కూడుకున్న పని అని అధికారులు అంటున్నారు.

### భక్తులకు సౌకర్యంగా రోడ్ల నిర్మాణం

గద్దెల పరిసరాల్లో పాడైన రోడ్లను తొలగించారు. వాటి స్థానంలో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నారు. ఐటిడిఏ క్యాంపు కార్యాలయం వెనుక భాగాన చిలకలగుట్టకు వెళ్ళే రహదారికి ఎడమవైపున ఇండ్ల వెనుక రోడ్డును పనులు పూర్తి చేశారు. దీంతో అంతర్గత రోడ్ల సౌకర్యం భక్తులకు కుదిరింది. పంచాయతీరాజ్ శాఖ అధికారులు వారం రోజుల పాటు మేడారంలో తిష్ట వేసి పనులను చేపిస్తున్నారు. ఇంకా రెండు మూడు ప్రదేశాలలో రోడ్డు పనులు సాగుతున్నాయి. దీంతో అంతర్గత నిర్మాణం పనులు పూర్తి అవుతాయని అధికారులు చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి జరిగే జాతరకు అంతర్గతంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు విశేషంగా కృషి చేస్తూ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తున్నారు.

### అద్దం వలె మెరుస్తున్న హైవే రోడ్డు పనులు

### మేడారం జాతర లోపే కావాలని మంత్రి సీతక్క ఆదేశం


ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అద్దం వలె మెరుస్తున్నాయి. మండల కేంద్రమైన తాడ్వాయిలో శతాబ్దాల కాలంగా రోడ్డు విస్తరణ చేపట్టలేదు. ఎట్టకేలకు నేషనల్ హైవే ద్వారా కోట్లాది రూపాయలను మంజూరు చేశారు. ఎప్పుడో కావాల్సిన రోడ్డు విస్తరణ ఆలస్యం అయిందనే ఆరోపణలు వస్తున్నాయి. మండల కేంద్రంలో ప్రయాణికులు రాకపోకలతో రోడ్డు రద్దీగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంబంధిత శాఖ ఆదేశించింది. పనులు ఆలస్యం చేయవద్దని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో నెల నుండి రోడ్డు పనులు ప్రారంభించి ముమ్మరంగా చేస్తున్నారు. రోడ్డు పొడవు, వెడల్పులను కొలతలు కొలిచి బేరేలు వేశారు. దాని ప్రకారంగా సైడ్ కాల్వలను ఇరువైపులా నిర్మిస్తున్నారు.

### మేడారం జాతరలోపే పూర్తయ్యేనా ?

రోడ్డు విస్తరణ పనులు మేడారం జాతరలోపే పూర్తి అయ్యేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జనవరిలోనే పూర్తి కావాల్సి ఉంది. కానీ అదికారుల నిర్లక్ష్యం మూలంగా పనులు నిలిచాయి. నెల రోజులకేమో మళ్ళీ ప్రారంభించడం జరిగింది. భక్తుల రాక బాగా పెరిగింది. ప్రయాణికులకు ఉపయోగపడేనా .. అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ జాతర లోపలే పూర్తి అయితే మేడారానికి ట్రాఫిక్ సమస్య పరిష్కరించబడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలన్నదే నా స్వప్నం

- రైతు భరోసా ద్వారా పెట్టుబడి అమలు చేస్తున్నాం
- దావోస్‌లో 'ఫుడ్ సిస్టమ్ అండ్ లోకల్ యాక్షన్'పై రేవంత్ ప్రసంగం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** సమాజానికి ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచమంతా అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పేర్కొన్నారు. అన్నదాతలకు కార్పొరేట్ సంస్థల తరహాలో లాభాలు వస్తే ఆత్మహత్యలు ఉండవన్నారు. రైతులకు కనీస మద్దతు ధరకన్నా ఎక్కువ లాభాలు రావాలన్నది తన స్వప్నమని దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఫుడ్ సిస్టమ్ అండ్ లోకల్ యాక్షన్'అనే అంశంపై రేవంత్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖులు పాల్గొన్నారు. 'నేను రైతు బిడ్డను, వ్యవసాయం మా సంస్కృతి' అని స్పష్టం చేశారు. భారత్‌లో రైతు ఆత్మహత్యలు అతి పెద్ద సమస్య అని వెల్లడించారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదని, సరైన లాభాలు రావడం లేదన్నారు. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని, రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలని నా స్వప్నమన్నారు. అన్నదాతలను కనీస మద్దతు ధర అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట పెట్టు బడి సాయం నేరుగా రైతులకే అందించే కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా రైతులు లాభాలు ఆర్జించాలనేది తన స్వప్నమన్నారు.

### హైదరాబాద్‌లో ఉబెర్ షటిల్, ఉబెర్ గ్రీన్

ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఉబెర్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సేవలను విస్తరించనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో ఉబెర్ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఉబెర్ కంపెనీ అమెరికా తర్వాత అతి పెద్ద టెక్ సెంటర్‌ను హైదరాబాద్‌లోని నిర్వహిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ద్వారా తమ మొబిలిటీ కార్య కలాపాలను మరింత విస్తరించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సుమారు 1000 మంది ఇంజినీర్లకు ఉపాధి లభిస్తుంది. ఐటీ డెవలప్‌మెంట్, సర్వీసెస్ అందించే క్యూ సెంట్రీయో కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సమావేశమయ్యారు. ఐటీ రంగంలో మూడు దశాబ్దాలుగా తమ కంపెనీ ఎన్నో విజయాలు సాధించిందని క్యూసెంట్రీయో సారథ్యం వహించి యలమర్తి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి, శ్రేయస్సులో తమ కంపెనీ భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు.



గురువారం ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న బాలకృష్ణ ఇతర కుటుంబ సభ్యులు

# స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికకు రేపు నోటిఫికేషన్

## 20న అర్హులైన వారి పేర్లు ప్రకటన

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)ల ఎన్నికకు పాఠశాల విద్య శాఖ షెడ్యూల్‌ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎస్ఎం సీలను ఎన్నుకుంటారు. ప్రతి క్లాస్ నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాలి. వారిలో ఒకరు ప్రత్యేక అవసరాలున్న వారు ఉండాలి.. ముగ్గురిలో ఇద్దరు మహిళలు ఉండాలి. ఇందుకు సంబం ధించిన నోటిఫికేషన్‌ను రేపు(శనివారం) జారీ చేయనున్నారు. పాఠశాలలో ఉన్న విద్యా ర్థులకు సంబంధించిన తల్లితండ్రుల వివరాలతో కూడిన అర్హులైన వారి వివరాలను ఈ నెల 20న ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఈనెల 22, 23 తేదిల్లో స్వీకరిస్తారు. ఫైనల్ లిస్టును ఈ నెల 24న ప్రకటిస్తారు. ఈ నెల 29న కొత్త ఎస్ఎంసీని ఎన్నుకుంటారు.

# వివిధ స్థాయిలో కొనసాగుతున్న 1,049 మంది అధికారులు

## ప్రభుత్వానికి చేరిన రిటైర్డ్ ఆఫీసర్లు, ఉద్యోగుల జాబితా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** రిటైర్ అయిన అధికారులు రీ అపాయింట్‌మెంట్, ఎక్స్‌టెన్షన్ పేరుతో ఏయే శాఖల్లో పనిచేస్తున్నారనే లెక్కలు తీస్తున్న ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా 1049 మంది ఆఫీసర్లు, ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం అందింది. ప్రభుత్వంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో వివిధ హోదాల్లో గ్రూప్ 1, ఆఫీసర్లు ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌లు, కన్ఫర్డ్ ఐఏఎస్, ఇతర రిటైర్డ్ అధికారులు ఉన్నారు. ఒక్క ఎంఏయుడిలోనే అత్యధికంగా 179 మంది అధికారులు ఉన్నారు. పది ఏళ్లలో సగటున రూ.13వేల కోట్ల అదనపు భారం అని జీఏడీ అంచనా వేస్తుంది. గత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి జీఏడి అధికారులు ఓ నివేదికను అందజేసినట్లు సమాచారం.

# ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణగుప్తా

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణగుప్తా ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో హైదరాబాద్ చాప్టర్ కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఈ నూతన కార్యవర్గ వివరాలను ఈఓ శ్రీనివాస్ గురువారం మీడియాకు వెల్లడించారు. వైస్ చైర్మన్‌గా మంజిత్ బుచా, కార్యదర్శిగా శిల్పాబంగ్, కోశాధికారిగా పవన్ కంకణి, సభ్యులుగా తంగిరాల లలితాదేవి, అక్షితా సురానా, ఏ కార్తిక్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా రాజవోలు వెంకటరమణ, తిరునగరి మహదేవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ లక్ష్మినారాయణగుప్తా మాట్లాడుతూ తమ ఇనిస్టిట్యూట్‌లో సుమారు 72 వేల మంది సభ్యులు, రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఈ నూతన కమిటీ 2025 జనవరి 18 వరకూ పనిచేస్తుందని వెల్లడించారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

## మంత్రి పొంగులేటికి ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** విఆర్‌ఏల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ట్రెసా విజ్ఞప్తి చేసింది. గురువారం తెలంగాణ సచివాలయంలో ట్రెసా



అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్‌లతో కూడిన బృందం మంత్రికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అంద జేసింది. ప్రధానంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు, విద్యార్హతల్లో వ్యత్యాసాలు నమోదైన కేసుల్లో వివిధ శాఖలకు అలాట్‌మెంట్ జరిగి ఇంకా పోస్టింగ్ ఇవ్వని అంశాల్లో అలాగే, 55 సంవత్సరాల నుంచి 61 మధ్య ఉన్న వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ట్రెసా విజ్ఞప్తిపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ వీఆర్‌ఏల సమస్యలన్నింటినీ అంశాలవారీగా త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్

## సింగిల్స్‌లో ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** భారత్‌లోజరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో భారత స్టార్‌షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత పొందాడు. గురువారం ముగిసిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్‌లో ప్రణయ్ 20-22,21-14, 21-14 తేడాతో భారత్‌కే చెందిన ప్రియాంశు రజావత్‌ను



ఓడించాడు. తొలిసెట్‌లో ధాటిగా ఆడిపైచేయి సాధించిన రజావత్ ఆ తర్వాత తేలిపోయాడు. ప్రణయ్ వరుస రెండు సెట్లు గెలిచి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లాడు. ఇక పురుషుల రెండో రౌండ్‌లో భారత స్టార్ షట్లర్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు 21-14, 21-15తేడాతో యంగ్ పోహన్ లుచింగ్ యావో(తైవాన్)లపై విజయం సాధించారు. రెండుసెట్లలోనూ దూకుడుగా ఆడిన సాత్విక్‌చిరాగ్‌లు ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశమివ్వకుండా గేమ్‌ను సొంతంచేసుకుని క్వార్టర్స్‌కు చేరారు. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో థాయిలాండ్ స్టార్‌ప్లేయర్ కున్లావత్ వితిద్సరన్ 21-16,20-22, 21-23 తేడాతో హాంకాంగ్:కు చెందిన లీచెక్‌యిూచేతిలో ఓడిపోయాడు. మరోమ ఆ్యచ్‌లో మూడో సీడ్ లిషి ఫెంగ్ ఛూఐనా క్రీడాకారిణి 14-21, 21-13, 9-21 తేడాతో అన్‌సీడెడ్ ప్లేయర్ జపాన్‌కు చెందిన కోకి వటనబె చేతిలో ఓడిపోయాడు.



# మరో రెండు పొట్టికప్‌లు షురూ

## నేటినుంచి ఐఎల్‌టి20, బిపిఎల్20

**న్యూఢిల్లీ:** పొట్టిక్రికెట్ అభిమానులకు మంచి మజా ఇచ్చేందుకు కొన్ని దేశాల ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. టి20 ప్రపంచకప్‌కు ముందుఅన్ని జట్లకు సన్నాహకంగా జరిగే లీగ్‌క్రికెట్ ఇప్పటికే షురూ అయింది. తాజాగా మరో రెండు లీగ్‌లు శుక్రవారం నుంచి మొదలవుతున్నాయి. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్ వేదిగా రేపటినుంచి ఇంటర్నేషనల్ లీగ్ టి20తోపాటు బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌ప్రీమియర్ లీగ్‌లు మొదలవుతాయి. ఇప్పటికే ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ లీగ్, దక్షిణాఫ్రికాలో ఎస్20ద్వారా పొట్టిక్రికెట్ అభిమానులకు టి20 వినోదం అందుతుంటేరేపటి నుంచి మరింతగా డోస్ పెరుగుతుంది. అరబ్బుల అడ్డా యుఎఇ, అబుదాబి, షార్జాలు వేదికగా ఐఎల్‌టి20 మొదలవుతోంది. మొత్తం 34 మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఈ లీగ్‌లో ఇది రెండోసీజన్. ఆరుఫ్రాంచైజీలు ఉన్న ఈ లీగ్‌సైతం మినీ ఐపిఎల్ వంటిదే ఆరింటిలో నాలుగు ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్, అబూదాబి నైట్‌రౌైడర్స్, దుబాయ్‌కానయపిటల్స్, గల్ఫ్‌జెయింట్స్ భారత వ్యాపారులకు చెందినవే. గల్ఫ్‌జెయింట్స్ ఆదానిఫ్రాంచైజీ విజేతగా నిలిచిన ఈ సీజన్‌లో ఈసారి పలువురు అంతర్జాతీయ స్టార్‌క్రికెటర్లు వస్తున్నారు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్‌ప్రకటించిన డేవిడ్ వార్నర్‌తోపాటు కివీస్‌పేసర్‌ట్రెంట్ బౌల్ట్, విండీస్ వీరులు సునీల్‌నరైన్, ఆండ్రీ రసెల్, డ్వేన్‌బ్రావో, హెట్మెయిర్, మార్టిన్‌గప్టిల్ వంటి వాళ్లు రానున్నారు. 19నుంచి ఫిబ్రవరి 17వరకూ ఈలీగ్‌లోని మ్యాచ్‌లు దుబాయిలో 15, అబూదాబిలో 11, షార్జాలో ఎనిమిది మ్యాచ్‌లు జరుగుతాయి. రాత్రి 8 గంటలనుంచి మ్యాచ్‌లు మొదలవుతాయి. జీఛానెల్‌లో ఈ ప్రసారాలువస్తున్నాయి. ఇక పదోసీజన్‌గా బంగ్లాప్రీమియర్‌లీగ్ బిపిఎల్19నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ సాగుతాయి. ఏటుజట్లు వస్తునానయి.పాక్‌ప్లేయర్ బాబర్ ఆజమ్ వంటి స్టార్‌లు ఉన్నారు. ఖుల్నా టైగర్స్, దర్దంతో డాకా, కొమిలియా విక్టోరియన్స్,ఛతోగ్రామ్ ఛాలంజెర్స్, సిహ్లట్ స్ట్రైకర్స్, ఫార్చ్యూన్ బారిస్టల్, రంగాపూర్‌రైడర్స్ పోటీల్లో ఉనాననయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న ఎస్ఎ20, ఐఎల్టీ ముగిసాకా మరికొందరు ఆటగాళ్లు బిపిఎల్‌కు వస్తారు.

# అఫ్ఘాన్‌కెప్టెన్ సమ్మతితోనే రోహిత్ రెండోసారి బ్యాటింగ్

## ఇంతకూ రిటైర్డ్ హార్ట్ అయినట్లా లేక రిటైర్డ్ నాటౌటా?




**బెంగళూరు:** భారత్ ఆఫ్ఘన్ జట్లమధ్య బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగినమూడో టి20 మ్యాచ్ అత్యంత నాటకీయంగా ముగిసింది. రెండుసార్లు సూపర్ ఓవర్‌కు దారితీసిన ఈమ్యాచ్‌లో భారత్ అద్వితీయమైన విజయం సాధించింది. తొలిసూపర్‌ఓవర్‌లో రోహిత్‌శర్మ అజ్మతుల్లావేసిన ఓవర్‌లో రెండు భారీ సిక్సర్లు బాది ఆరోబంతికిక్రీజును వదిలేసాడు. ఆ సమయంలోరింకూసింగ్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రోహిత్ ఎందుకు బయటకు వెళ్లాడు? రోహిత్ రిటైర్డ్ హర్ట్‌గా ఔట్ అయ్యాడా? అలా వెళ్తే రెండోసారి ఎందుకు బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇంతకూ నిబంధనలు ఏమిటి? అన్న చర్చసాగుతోంది. 17 పరుగులుచేయాల్సి ఉండగా మొదటి సూపర్‌ఓవర్‌లో భారత్ ఐదు బంతుల్లో 15పరుగులుచేసింది.చివరి బంతికి రెండు సింగిల్స్ తీయాల్సి ఉంటే అలిసిపోయిన హిట్‌మ్యాన్ పెవిలియన్‌కు చేరాడు. అయితే ఇది రిటైర్డ్ ఔట్, రిటైర్డ్ నాట్‌ఔట్ అనేది క్లాతరిటీలేదు. కానీ రోహిత్ రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ సూపర్ ఓవర్‌లో ఔట్ అయితే తర్వాత సూపర్‌ఓవర్‌లో బ్యాటింగ్‌కు రావడానికి ఆస్కారం లేదని ఉంది. ఇక్కడ డిస్మిస్ అనేదే కీలకం. అయితే రోహిత్‌ఔట్ కాలేదు.టీమిండియా హెడ్‌కోచ్ ద్రావిడ్ తోపాటు ఇతరనరకికెట్‌పండితులు రోహిత్‌నిర్ణయాన్ని రిటైర్డ్ ఔట్‌గానే పిలుస్తున్నారు.ఇక క్లాజ్ 25.4.2 ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ గాయం లేదా అస్వస్థతకారణంగా క్రీజును వదిలితే తిరిగి మరో సూపర్‌ఓవర్‌లోనూ బ్యాటింగ్‌కు రావచ్చు. అలాకాకుండా ఆ బానయటర్‌రిటైర్‌నడ నాటౌట్‌గానే పరిగణిస్తారని ఉంది. అయితేప్రత్యర్థి జట్టు సారధి సమ్మతితోమళ్లీ బ్యాటింగ్‌కు రావచ్చు అనికూడా ఉంది. ఈప్రకారం రెండోసారి రోహిత్ ఆఫ్ఘన్‌సారధి ఇబ్రహీం జద్రాన్ సమ్మతితోనే వచ్చాడని స్పష్టం అవుతోంది.



# డీప్‌ఫేక్ విడియోపై సచిన్ ఫిర్యాదు!

**ముంబయి:** సెలబ్రిటీల డీప్‌ఫేక్ విడియోలు ఆందోళన కలిగిస్తున్నాయి. మాస్టర్ బ్లాస్టర్‌సచిన్ టెండల్కూర్‌కు సంబంధిం చిన డీప్‌ఫేక్ విడియో ఇటీవల నెట్టింట్లో వైరల్ అయింది. ఈ వ్యవహారంలో ఒక గేమింగ్‌కంపెనీ యజమానిపై ముంబయి పోలీసులు కేసులునమోదుచేసారు. ప్రముఖ నటి రష్మిక డీప్‌ఫేక్ విడియోసంచలనం కలిగించింది ఆ తర్వాత ఎంతో మంది సెలబ్రిటీలు ఈ టెక్నాలజీ బాధితులయానయరు. సినీప్రముఖులు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. తాజా సాంకేతిక తను వినియోగించుకుని కొందరు సచిన్ టెండూల్కర్ డీప్‌ఫేక్‌ను సృష్టించారు. స్కై వార్డ్ ఏవియేటర్ క్వెస్ట్ అనే గేమింగ్ యాప్‌కు సచిన్‌ప్రచారంచేస్తున్నట్లు అందులో ఉంది. అయితే ఈ విడియోలో ఉన్నది తాను కాదంటూ వివరణ ఇచ్చారు. టెక్నాలజీని విచ్చలవిడిగా దుర్వినియోగంచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సచిన్ పిఎ ముంబయి క్రైమ్ బ్రాంచ్‌పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ వ్యవహారంలో తాజాగా ఈ గేమింగ్‌కంపెనీయజమానిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# ఫిబ్రవరిలో ఎఫ్ఐఎమ్ వరల్డ్ చాంపియన్‌షిప్

## తొలిసారిగా పాల్గొంటున్న ఐఎన్‌డిఇ రేసింగ్ టీం

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎఫ్ఐఎమ్ వరల్డ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా ఓభారతీయ రేసింగ్ టీమ్ పాల్గొనబోతుంది. హైదరాబాద్‌కు చెందిన కంకణాల స్పోర్ట్స్‌గ్రూప్ ఈజట్టును సొంతం చేసుకుని తొమ్మిదేళ్ల కాలానికి ఒప్పందం చేసుకుంది. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌డిఈ జట్టును ప్రకటించింది. ఇండి రేసింగ్ నుంచి ఐశ్వర్య, సాండ్రా గోమెజ్‌లు రైడ్ చేయనున్నారు. ఈసందర్భంగా రేసింగ్ వ్యవస్థాపకులు అబిషేక్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌పై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇండి రేసింగ్ ప్రారంభంతో రేస్‌ట్రాక్‌లో మాత్రమే కాకుండా సుస్థిరత్వం, లింగసమానత్వం, వినూత్నత స్ఫూర్తిని ప్రోత్సహించడంలో కొత్త పుంతలు తొక్కలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. భారతదేశం యొక్క మొట్టమొదటి గ్లోబల్ మోటార్ స్పోర్ట్స్‌టీమ్‌ను స్థాపించడం ద్వారా కొత్తతరం భారతీయ రైడర్‌లను ప్రేరేపించాలని అనుకుంటున్నామన్నారు. రేసర్ ఐశ్వర్య ప్రిస్సే మాట్లాడుతూ ప్రంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించడం, వారిని గర్వపడేలా చేసే లక్ష్యంలో భాగస్వామ్యం కావడం ఒక ప్రత్యేక అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.కాగా ఈరేసింగ్ ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్‌లాండ్‌లలోని ట్రాక్‌లను అధిగమించి ,భారతదేశానికి చేరుకోవడంతో ముగుస్తుంది.

# రడుకాను, రిబాకినాకు షాక్

## రెండో రౌండ్‌లోనే ఓటమి

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ రెండో రౌండ్‌లోనూ పస్టార్ ప్లేయర్లకు షాకులు తప్పడంలేదు. గత ఏడాది మూడు సర్జరీలతర్వాత కొదినదరోజులకే టెన్నిస్ రాకెట్‌పట్టుకున్న బ్రిటన్ స్టార్ ప్లేయర్ ఎమ్మా రడుకానుతోపాటు గత ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ రిబాకినాలా పోరాటం రెండోరౌండ్‌లోనే ముగిసింది. మెల్‌బోర్న్‌లోని షోకోర్ట్ 2 వేదికగా ముగిసిన మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌పోరులో రడుకాను, 4-6, 6-4, 4-6 తేడాతో చైనాకు చెరందిన యఫన్ వాంగ్‌చేతిలో ఓటమి చవిచూసింది. ఆట జరుగుతున్నంతసేపు రడుకాను అలిసిపోయినట్లు కనిపించింది. రెండోరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. గత ఏడాది మహిళల సింగిల్స్ రన్నరప్ కజకిస్తాన్‌క్రీడాకారిణి రిబాకినా పోరాటంకూడా రెండోరౌండ్‌లోనే ముగిసింది. మరో స్టార్‌ప్లేయర్ పోలండ్ సంచలనం టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌మాత్రంమూడో రౌండ్‌కు చేరింది. రాడ్‌లీవర్ ఎరీనాలోజరిగిన మ్యాచ్‌లో గత సీజన్ రన్నరప్ రిబాకినా 4-6,6-4,6-7 తేడాతో రష్యాకు చెందిన అన్నా బిల్కినోవాచేతిలో ఓడింది. గ్రాండ్‌స్లామ్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘ బ్రేక్‌గా సాగిన ఈమ్యాచ్‌లో రిబాకినాకు షాక్ తప్పలేదు. రెండు గంటల 46 నిమాషాలపాటు సాగిన ఈపోరులో రిబాకినా బిల్కినోవా ఢీ అంటే ఢీ అన్నట్లుగా పోరాడినా చివరికి కజకిస్తాన్ అమ్మాయికి ఓటమి తప్పలేదు.




# జైస్వాల్,పటేల్‌ల దూకుడు

## ఐసిసి ర్యాంకుల్లో టాప్‌టెన్‌లో చోటు

**దుబాయి:** ఐసిసి తాజాగా విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తాచూపించారు. బ్యాటింగ్‌లోయశస్విజైస్వాల్, బౌలింగ్‌లో అక్షర్‌పటేల్ టాప్‌పదిలోకి దూసుకువచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌తో రెండో టి20లో మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన యశస్వి ఏడుస్థానాలు మెరుగుపడి ఆరోస్థానానికి రాగా ఇదే సిరీస్‌లో విశేషంగా రాణించిన అక్షర్‌పటేల్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకి ఐదోప్లేస్‌కు చేరాడు.అఫ్ఘన్ సిరీస్‌లో ఆడనప్పటికీసూర్యకుమార్‌యాదవ్ టాప్‌ప్లేస్‌ను కాపాడుకోగా ఆఫ్ఘన్ సిరీస్‌కు దూరమైన రుతురాజ్ ఓస్థానం కోల్పోయి తొమ్మిదోప్లేస్‌కు చేరాడు. ఆ జాబితాలో ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజమ్, ఎయిడెన్ మార్క్‌రమ్‌రెండునుంచి ఐదుస్థానాల్లో నిలిచారు.బౌలింగ్‌ఫరంగాచూస్తే ర్యాంకింగ్స్‌లో అక్షర్‌పటేల్ ఎఫెక్ట్‌సహచర బౌలర్ రవిబిష్ణోయ్‌పై పడింది. ర్యాంకింగ్‌లో బిష్ణోయ్ ఏకంగా నాలుగుస్థానాలు పడిపోయి ఆరోప్లేస్‌కు చేరాడు. జింబాబ్వే సిరీస్‌లో రాణించిన లంకబౌలర్లు హసరంగ తీక్షణ ఒకటిరెండుస్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా మూడోస్థానానికి వచ్చారు. అదిల్‌రషీద్ అగ్రస్థానంలో ఉంటే అకీల్ హొసేన్ ఓస్థానం మెరుగు పడి రెండోస్థానానికి చేరాడు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మరోసారి అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ఓ దశలో 900 పాయింట్ల మేర నష్టపోయిన సెన్సెక్స్ తర్వాత మళ్లీ కొంత కోలుకుంది. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 21,450పాయింట్ల స్థాయి దిగువన ముగిసింది. క్రితం ముగింపు 71,500.76 పాయింట్లతో పోలిస్తే 400 పాయింట్లకుపైగా నష్టపోయి 71,018.86 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 313.90 పాయింట్లు నష్టపోయి 71,186.86 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 109.70 పాయింట్లు నష్టపోయి 21,462.25 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 2 పైసలు బలపడి రూ.83.12 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 78.29 డాలర్లు ఉండగా, బంగారం ఔన్స్ ధర దర 2011 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# పసిడి నిల్వల్లో అమెరికా టాప్..నెదర్లాండ్స్ లాస్ట్

## టాప్ పది దేశాల్లో తొమ్మిదోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఏ దేశంలో అయినా సరే ఖజానాలో బంగారం నిల్వలు ఎక్కువ ఉన్నాయంటే ఆ దేశం ఆర్థిక స్థిరత్వానికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతిదేశం కూడా ఎంతోకొంత బంగారం నిల్వ చేస్తుంటాయి. వీలున్నప్పుడల్లా వాటిని పెంచుతుంటాయి. దేశ కరెన్సీ విలువను కూడా బంగారం నిల్వలు ప్రభావితంచేస్తాయి. సురక్షితమైన పెట్టుబడి సాధనంగానూ దీన్ని పరిగణిస్తారు. అత్యధిక బంగారం నిల్వలు ఉన్న దేశాల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. అమెరికాలో అయితే 8133.46 టన్నులు బంగారం ఉంది. వాటి విలువ 4,89,133.74 మిలియన్ డాలర్లుగా ఉంది. జర్మనీలో అయితే 3352.65 టన్నులు కాగా విలువలు 2,01,623.07 మిలియన్ టన్నులుగా చెపుతున్నారు. ఇటలీలో అయితే 1,47,449.64 మిలియన్ డాలర్ల విలువైన 2451.84 టన్నుల బంగారం ఉంది. అలాగే ఫ్రాన్స్‌లో 1,46,551.80 మిలియన్ డాలర్ల విలువైన 2436.88 టన్నులు పసిడి నిల్వలుంటే రష్యాలో 1,40,287.50 మిలియన్ డాలర్ల విలువైన 2332.74 టన్నుల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. చైనాలో అయితే 1,32,795.43 మిలియన్ డాలర్ల విలువైన 21.91.53 టన్నుల బంగారంఉంది. స్విట్జర్లాండ్‌లో 62,543.91 మిలియన్ డాలర్ల విలువైన 1040 టన్నుల బంగారం ఉంటే జపాన్‌లో 50,875.51 మిలియన్ డాలర్ల విలువైన 845.97 టన్నుల బంగారం ఉంది. ఇక భారత్‌పరంగా చూస్తే 48,157.71 మిలియన్ డాలర్ల విలువైన 800.78 టన్నుల బంగారు నిల్వలున్నాయి. నెదర్లాండ్స్‌లో 36,832.02 మిలియన్ డాలర్ల విలువైన 612.45 టన్నుల బంగారం ఉంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో ఉంటే చిట్టచివరి రెండు స్థానాల్లో భారత్ నెదర్లాండ్స్ ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం పెరగాలంటే ఇలాంటి దేశాల్లో బంగారం నిల్వలను కూడా సమృద్ధిగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ఆర్థికరంగ నిపుణులు సూచిస్తున్నారు.



# వాణిజ్యం

## 6 లక్షల టిసిఎస్ టెక్కీలకు అప్‌డేట్..

**న్యూఢిల్లీ, జనవరి 18:** గడచిన కొన్ని నెలలుగా దేశంలోని టెక్ ఉద్యోగులు అనేక ఆందోళనలను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి వ్యాపారాల్లో వస్తున్న నూతన మార్పులు దీనికి కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెద్ద సంచలనంగా మారిపోయింది. ఇప్పటికే ఇది అనేక రంగాల్లో ఉద్యోగుల కోతలను ప్రేరేపిస్తూ భయాలను పెంచుతోంది. ప్రస్తుతం టెక్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు దీనిని ముఖ్యమైన ఆయుధంగా వాడుకుంటున్నాయి. మార్కెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీలో అనుభవం ఉన్న పరిమిత సంఖ్యలో నైపుణ్యం కలిగిన కార్మికులు ఉండడం వల్ల భారతీయ ఐటి కంపెనీలు ఈ




రంగంలో ఎక్కువ ప్రాజెక్టులను చేపట్టలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ పరిస్థితిలోఇండియాలోని అతిపెద్ద ఐటిసేవలు, సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా ఉన్న టాటాలకు చెందిన టిసిఎస్ తన 5 లక్షలకుపైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు టెక్ పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పని చేసే అవకాశాన్ని కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ వద్ద పనిచేస్తున్న టెక్కీలకు తగిన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి వెల్లడించారు. ఇటీవలి మూడవ త్రైమాసిక ఫలితాలను విశ్లేషిస్తే డిసెంబర్ ముగిసేనాటికి టెక్ దిగ్గజం వద్ద మొత్తంగా 6,03,305మంది ఉద్యోగులు ఉన్నారు. జనరేటివ్ ఏఐ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. దీనికితోడు అప్లికేషన్ ప్రాంతాలు చిన్నవిగా ఉన్నాయి. ప్రస్తుతం 250 ఉత్పాదక ఏఐ ప్రాజెక్ట్‌లపై పనిచేస్తున్నట్లు టిసిఎస్ కొన్ని నెలల కిందట ప్రకటించింది. భవిష్యత్తులో ఏఐ అవసరాలకు అధిక డిమాండ్ ఉండే అవకాశం ఉన్నందున టిసిఎస్ ఇప్పుడు ఈ టెక్నాలజీపై పెట్టుబడి పెడుతోంది. టిసిఎస్ ఏఐ డాట్ క్లౌడ్ డివిజన్ ప్రెసిడెంట్ శివ గణేశన్ మాట్లాడుతూ ఉద్యోగులను ఏఐ నైపుణ్యంతో సన్నద్ధం చేయడంతో పాటు సరైన కంపెనీలతో భాగస్వాములుగా మార్చడం ఈ ప్రయాణంలో తొలి అడుగన్నారు.

# 'బోయింగ్' విమానాలకు ఆకాశ ఎయిర్ ఆర్డర్

**ముంబై, జనవరి 18:** పౌరవిమానయాన రంగంలోకి నూతనంగా అడుగుపెట్టిన 'ఆకాశ ఎయిర్' తన సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా 150 'బోయింగ్ 737 మ్యాక్స్' విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. 'మాక్స్ 10, 'మాక్స్ 8-200' శ్రేణి విమానాల కోసం తాజా ఆర్డర్ చేసినట్లు పేర్కొంది. కాగా 2021లో ఆకాశ ఎయిర్ 72 బోయింగ్ 737 మాక్స్‌లను బుక్ చేసుకుంది. గతేడాది మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. ఈ మొత్తంలో ఇప్పటికే 22 విమానాలను బోయింగ్ డెలివరీ చేసింది. ఇప్పుడు అదనంగా మరో 150 లోహ విహంగాల కొనుగోలుకు సిద్ధమైంది. తాజా ఆర్డర్‌తో కలిసి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. రానున్న ఎనిమిదేళ్లలో వీటి డెలివరీలను అందుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. 2022లో ఆకాశ ఎయిర్ తన సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం విమానయాన రంగంలో దీని మార్కెట్ వాటా 4శాతంగా ఉంది. ఇప్పటివరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఈ సంస్థ, త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం కనీసం 20 విమానాలు నడిపే ఎయిర్‌లైన్‌కే అంతర్జాతీయ కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభిస్తుంది. ఈ యేడాదిలోనే దోహా, రియాద్‌కు తొలి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఆకాశ ప్రణాళికలు చేస్తోంది.

# 20 నెలల గరిష్టానికి ఎల్ఐసి

**ముంబై, జనవరి 18:** ప్రభుత్వ యాజమాన్యంలోని ఎల్ఐసి సంస్థ ప్రపంచంలోని టాప్-5 ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటిగా ప్రస్తుతం కొనసాగుతోంది. ఐపిఒగా మార్కెట్లోకి అనేక అంచనాలతో వచ్చిన ఇన్సూరెన్స్ దిగ్గజం ఆ తర్వాత ఇన్వెస్టర్ల సొమ్మును నిండా ముంచి కొంత నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇదంతా అధిక వ్యాల్యుయేషన్ల వల్లే జరిగిందని తర్వాత తెలిసింది. కానీ ఇప్పుడు మాత్రం పెట్టుబడిదారులకు మంచి సమయం వచ్చిందని చెప్పుకోవచ్చు. గడచిన రెండు నెలలుగా ఎల్ఐసి స్టాక్ భారీగా పెరిగింది. ఈ కాలంలో షేరు ధర దాదాపు 45శాతం పెరిగి రూ.615 నుంచి రూ.893కి చేరుకుంది. అలాగే గత మంగళవారం స్టాక్ తొలిసారిగా బిఎస్ఇలో రూ.900 మార్క్‌కు చేరింది. దాదాపు 20 నెలల తర్వాత ఈ స్థాయికి షేర్ ధర చేరుకుంది. చాలా కాలం తర్వాత స్టాక్ గరిష్టాలకు చేరుకోవడంతో చాలా మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో షేర్ ధర స్వల్పంగా క్షీణతను నమోదు చేసింది. చాలా కాలంగా నష్టాలతో నిరాశకు గురైన పెట్టుబడిదారులకు ప్రస్తుత ర్యాలీలో మంచి ఊరట లభించింది. ప్రస్తుతం కంపెనీ ఈక్విటీ షేర్ల మార్కెట్ విలువ దాదాపు రూ.5.60 లక్షల కోట్లకు చేరుకుంది. దీంతో భారతదేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఎల్ఐసి 10వ స్థానానికి చేరుకుంది. ఎస్‌బిఐ తర్వాత విలువైన ప్రభుత్వ సంస్థగా కొనసాగుతోంది.

# ఐపిఒకు స్విగ్గీ కసరత్తు..!

**బెంగళూరు, జనవరి 18:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒకు రానున్నది. ఇందుకోసం సెబీకి దరఖాస్తు చేసేందుకు కసరత్తులు చేస్తోంది. బహుశా మార్చి ఏప్రిల్ నెలల్లోనే ఐపిఒకు రావచ్చున్నది అంచనా. అయితే ఎంతమేర ఐపిఒ ఉంటుందన్నది మాత్రం స్పష్టం చేయలేదు. ఐపిఒతోపాటు ఆఫర్‌ఫర్‌సేల్, కొత్తగా ఇష్యూ వంటివి కూడా ఉంటాయి. అలాగే డిఆర్‌హెచ్‌పి, ఆర్‌హెచ్‌పి ఫైలింగ్‌కు ముందే ప్రతి ఐపిఒ ప్లేస్‌మెంట్ కూడా తీసుకోవచ్చని అంచనా. స్విగ్గీలో వినియోగరంగ ఇంటర్నెట్ దిగ్గజం ప్రోసస్ 32శాతం వాటాలు కలిగి ఉంది. అంతేకాకుండా ఈ ఇష్యూద్వారా తన వాటాలను కూడా లిక్విడేట్ చేయవచ్చని అంచనా. అమెరికా కేంద్రంగా ఉన్న ఇన్వెస్కో ఇంక్, స్థానికంగా బుండి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ స్విగ్గీ మాతృకగా ఉంది. ఇటీవలే ఈ సంస్థ నుంచి మరోసారి నిధుల సమీకరణ కూడా చేపట్టింది. స్విగ్గీ ఫుడ్ డెలివరీ వ్యాపారం లాభాలదిశగా ఉందని సిఇఒ శ్రీహర్ష మాజేటి వెల్లడించారు. కంపెనీ ప్రారంభించిన తొమ్మిదేళ్లలోనే లాభాలదిశగా ఉంది. ప్రపంచంలోని ఫుడ్ డెలివరీ సంస్థల్లో స్విగ్గీ కూడా ఒకటిగా నిలిచింది.




# ఇండస్ ఇండ్ బ్యాంకు నిరకలాభం రూ.2301 కోట్లు

**ముంబై, జనవరి 18:** ప్రైవేటు రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకు త్రైమాసిక ఫలితాల్లో నికరలాభం 17.2 శాతం పెరిగినట్లు ప్రకటించింది. అక్టోబరు డిసెంబరు కాలానికిగాను 2301 కోట్ల నికరలాభాలు ఆర్జించినట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు మాత్రం రూ.2277 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేసారు. అయితే నిపుణుల అంచనాలను సైతం అధిగమించి బ్యాంకు మంచి పనితీరు చూపింది. నికర వడ్డీ అదాయం కూడా 17.8శాతం పెరిగి రూ.5295 కోట్లకు చేరింది. నికరలాభాలు రూ.2301 కోట్లుకాగా స్థూల నిరర్ధక ఆస్తులు 1.92శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో 1.93శాతం నుంచి స్వల్పంగా తగ్గాయి. అలాగే నికర నిరర్ధక ఆస్తులపరంగా 0.57శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో చూస్తే 0.57శాతంగా ఉంది. వీటిలో ఎలాంటి మార్పులు లేవు. అయితే బ్యాంకు ఆర్థిక పరిపుష్టి మాత్రం పెరుగుతున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. మార్కెట్లు ముగిసిన తర్వాత ఆర్థిక ఫలితాలు వెలువడటంతో బ్యాంకు షేర్లపై పెద్దగా ప్రభావం చూపించలేదని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.